మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్







RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 280 విశాఖపట్నం, 28 ఆగస్టు 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur


## 49వ సీజేఐగా యూయూ లలిత్ ప్రమాణం



49వ భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్ లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్రమంత్రులు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, ప్రస్తుత న్యాయమూర్తులు కూడా హాజరయ్యారు.

సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ గా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ యూయూ లలిత్ 1957 నవంబర్ 9న మహారాష్ట్రలోని షోలాపూర్ లో జన్మించారు. ఆయన వయసు 64 ఏళ్లు. 2014 ఆగస్ట్ 13న ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. న్యాయవాది నుంచి సుప్రీంకోర్టు జడ్జిగా నేరుగా బాధ్యతలను స్వీకరించిన రికార్డు కూడా ఆయనకు ఉంది.

సిద్దూ ఈజ్ బ్యాక్ దేశ చరిత్రలో జస్టిస్ యూయూ లలిత్ తో పాటు మరొకరు మాత్రమే లాయర్ నుంచి సుప్రీంకోర్టు జడ్జిగా అపాయింట్ అయ్యారు. మరోవైపు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఇవాళ ప్రమాణ స్వీకారం జస్టిస్ యూయూ లలిత్ చాలా స్వల్పకాలం మాత్రమే ఈ పదవిలో ఉంటారు. కేవలం 74 రోజుల్లోనే ఆయన పదవీ కాలం ముగియనుంది. ఆ తర్వాత మరో ప్రధాన న్యాయమూర్తిని నియమిస్తారు.

మరోవైపు నిన్న భారత ప్రధాన న్యాయమూర్తిగా

(మిగతా 2లో)

## పులిని పట్టుకొని ప్రజల భయాన్ని తొలగించాలి



**విజయనగరం:** గత కొంతకాలంగా జిల్లాలో పులి సంచారం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని, పులిని పట్టుకొని ప్రజల్లో భయాన్ని తొలగించాలని, అటవీశాఖాధికారులను రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. పులిని బంధించే చర్యలను వెంటనే ప్రారంభించాలని సూచించారు. జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన, జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. వ్యవసాయం, గృహనిర్మాణం, పింఛన్ల పంపిణీ, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చించి, పలు నిర్ణయాలను తీసుకున్నారు.

ముందుగా ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే చాలా పశువులను పులి చంపేసిందని, వాటికి పరిహారాన్ని ఇవ్వాల్సి ఉందన్నారు. పులి సంచారం పట్ల ప్రజల్లో అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. దీనిపై జిల్లా అటవీ శాఖాధికారి వెంకటేష్ వివరణ ఇచ్చారు. జిల్లాలో ఏప్రెల్ 12న తొలిసారిగా ఎస్‌కోట ప్రాంతంలో పులి అడుగుజాడలను గుర్తించడం జరిగిందన్నారు. ఇది విశాఖ మన్యం లేదా ఒడిషా నుంచి వచ్చి ఉంటుందని అభిప్రాయపడ్డారు. అప్పటినుంచి పులి రోజుకు సగటున పది కిలోమీటర్లమేర సంచరిస్తోందని, ఎక్కడా స్థిరంగా ఉండటం లేదని చెప్పారు. ఇప్పటివరకు సుమారుగా 260 కిలోమీటర్ల పరిధిలో దాని అడుగుజాడలు కనిపించాయని తెలిపారు. ఇలా వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న పులిని పట్టుకోవడం కష్టమని, ఒకప్రాంతంలో స్థిరంగా ఉన్నప్పుడు మాత్రమే దానిని పట్టుకోవడం సాధ్య పడుతుందని స్పష్టం చేశారు. పులి కారణంగా పశువులను కోల్పోయిన ముగ్గురు రైతులకు పరిహారాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. పులి సంచారం పట్ల ప్రజలని ముందుగానే అప్రమత్తం చేయాలని జెడ్‌పి ఛైర్మన్ సూచించారు. ప్రజలు నిర్జన ప్రదేశాలకు వెళ్లకుండా, రాత్రివేళ ప్రయాణాలు చేయకుండా, వారికి అవగాహన కల్పించాలన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, పులి వల్ల ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని సూచించారు. పులిని పట్టుకోవడానికి తగిన చర్యలను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ, పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగుల సమస్యను వివరించారు. దీనివల్ల నష్టపోయిన రైతులకు పరిహారాన్ని అందించాలని కోరారు.

ఈ ఏడాది సకాలంలో, సంమృద్ధిగా వర్షాలు కురవడం వల్ల, పంటలు బాగా పండుతాయన్న ఆశాభావాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ వ్యక్తం చేశారు. రైతులకు సకాలంలో ఎరువులు, పురుగుమందులను సరఫరా చేయాలని, ఎక్కడా కొరత రాకుండా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని, రైతులు ఇబ్బంది పడకుండా దానిని సక్రమంగా కొనుగోలు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, వారికి సకాలంలో డబ్బులు అందేలా చూడాలని పౌర సరఫరా అధికారులను ఆదేశించారు. గత ఏడాది సేకరించిన ధాన్యానికి సుమారు రూ.735 కోట్లను రైతులకు చెల్లించడం జరిగిందని చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే, వారి లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. వేసిన ప్రతీ పంటకూ ఇ-క్రాప్ పూర్తి చేయాలని సూచించారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, ముందుగానే ఉబాలు పూర్తి అయిన చోట, ఎరువులకు ఇబ్బంది ఎదురవుతోందని చెప్పారు. ఒక గ్రామంలో పొలాలు ఉండీ, మరో గ్రామంలో నివాసం ఉంటున్న రైతులకు ఇ-క్రాప్ నమోదు సమయంలో సమాచారం అందటం లేదని అన్నారు. దీనిపై మంత్రి బొత్స మాట్లాడుతూ, రైతులు కూడా కొంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తమ పంటకు ఇ-క్రాప్ ఎప్పుడు చేస్తారో, అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, ఎరువుల సరఫరా, ఇ-క్రాప్ నమోదులో సమస్యలను ఎంఎల్ఏలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య ప్రస్తావించారు.

జగనన్న ఇళ్లకు డిసెంబరు నెలాఖరులో సామూహిక గృహ ప్రవేశాలు ఉంటాయని, ఈ లోగా వాటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంత్రి బొత్స సూచించారు. మంజూరైన ప్రతీ ఇళ్లూ నిర్మించాలని, లేదంటే రద్దుచేసి, అర్హులకు కేటాయించడం జరుగుతుందని

(మిగతా 2లో)

## రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వివిధ రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ చెస్ట్ హాస్పిటల్ నందు జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్ అధ్యక్షతన హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే పేషెంట్స్ కొరకు మెరుగైన వైద్య సేవలు అందించే కార్యక్రమం లో భాగంగా షెడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. అదేవిధంగా హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ ఫండ్ నుంచి 10 కంప్యూటర్లు కొనుగోలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అవసరమైన అనస్థీషియా మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది పోస్టుల మంజూరు కొరకై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఆంధ్ర మెడికల్ కాలేజ్ డెవలప్ మెంట్ ఫండ్ నుండి పి.జి రూమ్ మరియు ఈ-లైబ్రరీలను ఆధునీకరించాలని సూచించారు. రోగుల నుంచి ప్రస్తుతం వసూలు చేస్తున్న యూజర్ చార్జీలు నాన్-ఎసి రూములకు రూ.400/- ఏసీ రూములు రూ.500/- గా ఉండాలన్నారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ తో మాట్లాడి మహా ప్రస్థానం వాహనం ఏర్పాటు చేసుకోవాలని చెస్ట్ ఆసుపత్రి సూపరింటెండెంట్ కు తెలిపారు. నాడు - నేడు కింద ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ షా మాట్లాడుతూ ప్రభుత్వ చెస్ట్ ఆసుపత్రి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త తొలగిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ మెంబర్ డాక్టర్ రవి కుమార్, ఆంధ్ర యూనివర్సిటీ ఎకనమిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ డి. పుల్లారావు, ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి. బుచ్చిరాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ కె. విజయలక్ష్మి, డాక్టర్ టి రమేష్ కిషోర్, డాక్టర్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో రోడ్లపై భవన నిర్మాణ వ్యర్థాలు వేయడంపై మేయర్ తీవ్ర ఆగ్రహం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో రోడ్లపై విచ్చల విడిగా భవన నిర్మాణ వ్యర్థాలు వేయడంపై నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పట్టణ ప్రణాళిక అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆమె జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ తో కలసి ఆర్ కే బీచ్, పాత నగర పోర్టు రోడ్డు, పూర్ణా మార్కెట్ తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ రోడ్డుపై ఎటువైపు చూసినా భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటున్నాయని పట్టణ ప్రణాళిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యర్థాలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆటోలు, లారీలతో భవన నిర్మాణ వ్యర్థాలను విచ్చలవిడిగా వేస్తున్నారని, వాటిపై నిఘా వుంచి వారి వద్ద నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని, లేదా వాహనాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చర్యలు చేప్పుట్టాలని, కాలువలు, రోడ్లులు పూడ్చిన ఆ పొగులను వెంటవెంటనే తరలించాలని అధికారులని ఆదీశించారు.

సీజనల్ వ్యాధులు చెందుతాయని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, సహాయక ఇంజనీరు శ్రీనివాస్, జాన్సన్, శానిటరి సూపర్వైజర్, శానిటరి ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య.. వైద్యం ప్రభుత్వానికి రెండు కళ్లు



**విజయనగరం:** విద్య, వైద్యం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్లులాంటివని అందుకే వాటికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ వేల కోట్లు వెచ్చిస్తోందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యానారాయణ పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్యానికి.. సంక్షేమానికి ప్రాధాన్యం కల్పిస్తూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నామని గుర్తు చేశారు. విద్య, వైద్య రంగంలో మరింత ప్రగతి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

పట్టణ పరిధిలోని కొత్తపేట కుమ్మరవీధి 14వ వార్డులో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల అదనపు గదులను, రూ.98 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన స్థానిక ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే వీరభద్రస్వామి, ఎమ్మెల్సీ రఘురాజు, జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి, వార్డు కార్పొరేటర్ రాజేష్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.

ముందుగా నాడు-నేడు నిధులు, కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి చేసిన కుమ్మరవీధిలోని స్వామి వివేకానంద ప్రాథమిక పాఠశాల గదులను పరిశీలించారు. ఆధునిక వసతులతో కూడిన ఇంగ్లీషు, కంప్యూటర్ ల్యాబ్‌లను చూసిన మంత్రి మంత్ర ముగ్ధులయ్యారు. పాఠశాలలో అన్ని గదులకు ఏసీ పెట్టించటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ పాఠశాల రాష్ట్రంలోనే తలమానికమైనదని కితాబిచ్చారు. ఈ క్రమంలో పాఠశాల విద్యార్థులతో మంత్రి కాసేపు ముచ్చటించారు. పుస్తకంలోని అక్షరాలను, బొమ్మలను చూపించి ఇవేంటి అని చిన్నారిని అడిగారు.

**వైద్య సేవలు నిత్యం అందేలా చర్యలు :** అనంతరం రూ.98 లక్షలతో నిర్మించిన ఆధునిక వసతులతో కూడిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన సంకల్పంతో ముందుకెళ్తోందని దానిలో భాగంగానే ఈ రోజు నాడు - నేడు ద్వారా వేల కోట్లు ఖర్చు చేస్తూ విద్య, వైద్య రంగంలో ఎన్నో సదుపాయాలను కల్పించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిజమైన పాలనకు నిదర్శనమే ఈ పట్టణ ఆరోగ్య కేంద్రమని పేర్కొన్నారు. పట్టణంలో మొత్తం ఏడు కేంద్రాలను ప్రభుత్వం ప్రకటించిందని వాటిలో ప్రథమంగా కుమ్మరవీధిలోని ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి వచ్చిందని, మరో నాలుగు 75 శాతం పనులను పూర్తి చేసుకున్నాయని వివరించారు. మిగిలిన కేంద్రాలు కూడా పట్టణవాసులకు త్వరలోనే అందుబాటులోకి వస్తాయని మంత్రి పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యులను, సిబ్బందిని నియమించామని, ఇక్కడి నుంచే 104 వాహనం ఆపరేట్ చేసేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. స్థానిక ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.

(మిగతా 2లో)

## ఆర్ట్స్ కళాశాల విభాగాలను పరిశీలించిన వీసీ ప్రసాద రెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలోని పలు విభాగాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శనివారం ఉదయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాలలోని ఫిలాసఫీ, ఇంగ్లీషు, చరిత్ర, ఆంత్రపాలజీ, పొలిటికల్ సైన్స్, లైబ్రరీసైన్స్ విభాగాలలో ప్రతీ గదిని ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ప్రతీ అంతస్థులో పలు గదులకు దీర్ఘ కాలంగా తాళాలు వేసి ఉండటం వీసీ దృష్టికి వచ్చింది. వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా అవసరమైన అదనపు మౌళిక వసతుల కల్పనకు వీటిని వినయోగించాలన్నారు. భవనంలో గదులకు అవసరమైన మరమ్మత్తులను చేపట్టాలని చీఫ్ ఇంజనీర్‌కు ఆదేశించారు. అదే విధంగా భవనం పై అంతస్థులో నీటి ట్యాంకుల నిర్వహణ, లీకేజీలు కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. భవన పటిష్టతకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. విద్యార్థులు వినియోగిస్తున్న టాయిలెట్స్ పూర్తిస్థాయిలో మార్పు చేయాలని, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి తరచూ శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

విభాగాలలో ఆచార్యుల హాజరు, తరగతులు నిర్వహిస్తున్న విధానం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆంగ్ల విభాగంలో ఆచార్యులు విధులకు గైర్హాజరు కావడం వీసీ దృష్టికి వచ్చింది. ముందస్తు అనుమతి, సమాచారం లేకుండా ఆచార్యులు, ఉద్యోగులు విధులకు గైర్హాజరు కావడం సరికాదని, దీనిపై ప్రిన్సిపాల్‌కు వివరణ

(మిగతా 2లో)

# విశాఖ సమాచారమ్

ఆదివారం 28-8-2022


## నేను

నేను అనేది ఈ శరీరం కాదని, ఆత్మ అని తెలుసుకోవడమే మానవ జీవిత లక్ష్యం.

మనుషులంతా ఆత్మ స్వరూపులని జ్ఞానులంటారు.

శరీరంతో ఆత్మ తాదాత్మ్యం చెందినప్పుడు మనిషిలో 'నేనే అన్నింటికీ కర్తను, అనుభవించే భోక్తను' అన్న అహంకారం కలుగుతుంది.

ఈ భావనలే మానవ జీవిత వినాశనానికి దారితీస్తున్నాయి.

పంచకోశాలు- అన్నమయ కోశం, ప్రాణమయ కోశం, మనోమయ కోశం, విజ్ఞానమయ కోశం, ఆనందమయ కోశం అన్నవి ఒకదానికంటే మరొకటి సూక్ష్మమైనవి.

ఇవి స్థూలదేహాన్ని, ప్రాణాన్ని, మనసును, బుద్ధిని, అంతరాత్మను ఆవరించిఉండి మసకబారుస్తాయి.

ఈ శరీరం అన్నగతమైంది. ఆహారం లభిస్తే ఉంటుంది, లేదంటే నశిస్తుంది. అందువల్ల దీన్ని అన్నమయ కోశం అంటారు.

కర్మేంద్రియాలను నడిపించే ప్రాణ శక్తిని ప్రాణమయ కోశం అంటారు.

ఇది అన్నమయ కోశం అంతటా వ్యాపించి ఉంటుంది.

జ్ఞానేంద్రియ పంచకాన్ని, మనసును కలిపి మనోమయకోశం అంటారు. మనిషిలోని అహానికి ఇదే ప్రధాన కారణం.

విజ్ఞానమయ కోశం జీవాత్మకున్న అన్ని అవస్థల్లోనూ ఆత్మను అనుకరిస్తుంటుంది.

జ్ఞానం ఉన్నా శరీరంతో, ఇంద్రియాలతో తాదాత్మ్యం చెందుతుంటుంది.

మనిషి అధోగతికి కారణమవుతుంది.

అనాది నుంచి అస్తిత్వం కలిగిఉండి, అహంకార స్వభావంతో, సమస్త వ్యాపారాలు (కర్మలు) జీవాత్మ చేత చేయించేది విజ్ఞానమయ కోశమే.

మనకు ప్రీతినిచ్చేది పొందినప్పుడు అనుభవానికొచ్చేది ఆనందమయ కోశం.

అనాత్మలైన ఈ అయిదు కోశాలను వివేకంతో అధిగమించినప్పుడు ఆత్మజ్ఞానం కలుగుతుంది.

పరబ్రహ్మాన్ని ఆకాశంతో పోలుస్తారు మహాత్ములు. అది నిర్మలంగా, దోషరహితంగా, ఎల్లలు లేనిదిగా, నిశ్చలంగా, నిర్వికారంగా, లోపలా బయటా అనే తేడాలు లేకుండా, ఒకే ఒక్కటిగా కనిపిస్తూ ఉంటుంది. అదే అంతరాత్మ.

కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే శత్రువులను ఓడించి, మనసును అధీనంలో ఉంచుకుని తానే పరబ్రహ్మ స్వరూపమని తెలుసుకొన్నవాడు- బ్రహ్మవేత్త అంటారు వివేక చూడామణిలో ఆది శంకరాచార్యులవారు. ఆకలి, దప్పిక, దుఃఖం, క్షీణించడం, మరణించడం, భ్రాంతి అనేవి షడూర్ములు.

వీటికి అతీతంగా ఉంటూ హృదయంలో సదా పరబ్రహ్మను ధ్యానిస్తూ ఉండాలన్నది పురాణ వచనం.

విషయ వాంఛలను విడిచిపెట్టడం అంత సులువు కాదు. వేదవేదాంగాల్ని, పురాణాలను వింటూ, పఠిస్తుంటే ముక్తి మార్గం పట్టినట్టు కాదు.

ఇవన్నీ పైపై మెరుగులు.

తానేమిటో తెలుసుకోలేని వ్యక్తి మరో వ్యక్తికి ఎన్నటికీ దారి చూపించలేడు. డాంబికాలకు తలొగ్గడం చిల్లి పడవలో ప్రయాణం వంటిది!

నిత్యానిత్య విచక్షణ చేయగలిగి, వేద వాఙ్మయంపై విశ్వాసం కలిగి, పరమాత్మపై ఏకాగ్ర దృష్టి కలవాడై, మోక్షసాధన చేసేవాణ్ని పండితుడని అంటారు.

అనాదిగా ముముక్షువులు తగిన జ్ఞాన సముపార్జనతో, సాధనసంపత్తితో, అజ్ఞానాన్ని దూరం చేసుకొని ఆత్మజ్యోతి దర్శనంతో అఖండంగా ప్రజ్వరిల్లుతూ నిస్వార్థంగా మనకు దారి చూపారు.

ఆ దారి పట్టుకోగలగాలి.

వాసనా వాంఛల్ని ఉల్లిపొరల్ని వలిచినట్లు వదిలించుకుంటూ శ్రద్ధగా, దీక్షగా ఏ దశలోనూ నమ్మకం సడలకుండా, ఆ దారిలో ప్రయాణించేవారు, ఆత్మ సారథ్యంలో, శరీరాన్ని జాగ్రత్తగా పరమాత్మలో లీనం చేయడానికి ఉపక్రమించారు.

వారి జీవితం మార్గదర్శకం, అనుసరణీయం.

## ఈ క్రాప్ నమోదును త్వరగా పూర్తి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో వ్యవసాయ సమస్యలు పరిష్కరించడం కోసమే వ్యవసాయ సలహా మండలి సమావేశాలు నిర్వహించడం ముఖ్య ఉద్దేశ్యమని జాయింట్ కలెక్టర్ అన్నారు. గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాల వివిధ సేవలు గ్రామస్థాయిలోనే అందించడం జరుగుతుందన్నారు. ఈ-క్రాప్ నమోదును త్వరగ పూర్తిచేయాలన్నారు. పంట విక్రయంలో ఈ-క్రాప్ నమోదు ఎంతో కీలకమో ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ మొక్కలకు సంబంధించి క్వారంటైన్ సర్టిఫికేషన్ అయిన పిదప మొక్కలు పంపిణీ జరుగుతుందన్నారు. అవసరమైన రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రంలో నిర్దిష్ట ధరఖాస్తు, ఇతర డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఏమైనా సమాచారం అవసరమైతే ఉధ్యానశాఖ అధికారి లేదా రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. మైక్రో ఇరిగేషన్స్ మంజూరుకు సంబంధించి అవసరమైన ప్రక్రియ జరుగుతున్నదన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకొనే రైతులు తమ పొలాలను సర్వేచేయించుకొని వాటికి చెల్లించవలసిన రైతు వాటా చెల్లించినట్లయితే మంజూరు చేసి ఆయా కంపెనీలు ద్వారా ఇన్సులేషన్ చేయించడం జరుగుతుందన్నారు. 1962 ఎమర్జెన్సీ వాహనం ద్వార పశువులకి అత్యవసర పరిస్థితిలో చికిత్స చేయడం జరుగుతుం దని , దీని గురించి రైతులకి అవగాహన కల్పించాలని ఆమె పశుసంవర్ధక అధికారిని ఆదేశించారు. ఈ క్రాప్ బుకింగ్ పర్యవేక్షణ జాగ్రత్తగా చేయాలి. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామ, మండలస్థాయిలో జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో వచ్చిన అంశాలపై సమీక్షించారు.

సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, వ్యవసాయ అధికారి లీలావతి, ,పశుసంవర్ధక అధికారి ప్రసాద్‌రావు, మత్స్యశాఖ లక్ష్మణరావు , పౌర సరఫరాల సంస్థ డియం కె శ్రీలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సమస్యలు పరిష్కరించాలన్న సంకల్పబలం నేతల్లో ఉన్నప్పుడే ఎంతటి జటిలమైన సమస్య అయినా పరిష్కారానికి నోచుకుంటుంది. ఈ కోవకు చెందిందే అనకాపల్లి పట్టణంలోని శారదానగర్ డ్రైనేజ్ సమస్య సుమారు 30 సంవత్సరాల నుంచి డ్రైనేజీ సమస్య ఈ కాలనీవాసులను పట్టిపీడిస్తోంది. ఈ ముప్పై ఏళ్ళ కాలంలో పలు ప్రభుత్వాలు మారాయి. ఈ ప్రాంతానికి చెందిన గత నాయకులు డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తామని హామీలు గుప్పించారు. మరి కొంతమంది నాయకులు సమస్య పరిష్కారానికి ఉపక్రమించినా, కార్యరూపం దాల్చలేదు. అయితే గుడివాడ అమర్నాథ్ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ సమస్య పరిష్కారానికి మార్గాలను అన్వేషించారు. శారదానగర్ నుంచి వచ్చే మురుగు నీరు బయటకు వెళ్లడానికి సరైన మార్గం లేదని గమనించిన ఆయన ఇంజనీరింగ్ అధికారులతో పలు దఫాలు సమావేశమై ఈ సమస్యకు పరిష్కార మార్గాలు కనుగొన్నారు.. ఈ కాలనీ నుంచి బయటకు వెళ్లే మురుగునీరు ప్రధాన కాలువలోకి వెళ్ళడానికి మార్గం సక్రమంగా లేకపోవడంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయి, ఆ మురుగునీరు రోడ్లమీదకు వచ్చేది. ఇకపై మురుగునీరు ప్రధాన కాలువలోకి నేరుగా వెళ్లడానికి వీలుగా కాలువ పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. సుమారు కోటి రూపాయల వ్యయంతో శారదానగర్ తో పాటు మరికొన్ని కాలనీల మురుగునీటి సమస్య పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా శారదా నగర్ వినాయకుడి నుంచి డిఎస్పీ కార్యాలయం వద్ద ఉన్న ఆంజనేయస్వామి గుడి వరకు 40 మీటర్ల నిడివి గల ప్రధాన కాలువలువను నిర్మిస్తున్నారు. సుమారు 50 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఈ కాలువ పనులు మరో పదిహేను రోజుల్లో పూర్తి కానున్నాయి. ఈ పనులు పూర్తయితే, సుమారు 1500 నుంచి 2000 ఇళ్లకు డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుంది .ఈ కాలువ నిర్మాణం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సెప్టెంబర్ 6న విజయవాడలో అగ్రిగోల్డ్ బాధితుల అక్రందన ప్రదర్శన ,సభ ను జయప్రదంచేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అగ్రిగోల్డ్ బాధితులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల వాగ్దానాలును అమలుపరచాలనిడిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 6 న విజయవాడలోజరుగు అగ్రిగోల్డ్ బాధితుల అక్రందన ప్రదర్శన -సభ ను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ మరియు ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరింది.

శనివారం స్థానిక కోడుగంటి .గోవిందరావు భవన్ లో సంబంధించిన కరపత్రం విడుదల చేశారు ఈసందర్భంగా గౌరవఅధ్యక్షులు వై.ఎస్.భద్రం, అద్యక్షకార్యదర్శిలు కరణం. మాణిక్యాలరావు, మొల్లేటి. గోపాల్ రమణ మాట్లాడుతూ ఒక వ్యక్తికి ఒకే బాండ్ అను కోర్టు నిర్ణయాన్ని ప్రభుత్వమే సవరింప చేయాలని,ఇంటి స్థలాలు వ్యవసాయ భూములు,శ్రీగంధం లాంటి పథకాల్లో భూములు కొన్నవారికి వెంటనే రిజిస్ట్రేషన్ చేయించిస్వాధీనపరచాలని డిమాండ్ చేశారు.

దగాపడిన అగ్రిగోల్డ్ కస్టమర్స్,ఏజెంట్స్ ప్రభుత్వం మాట తప్పడం వలనమరోసారి రోడ్డునపడాల్సిన పరిస్థితి ఏర్పడింది పాదయాత్ర సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి నేను విన్నాను-నేను ఉన్నాను అని పదే పదే ఆయాసభల్లో మాకు ఇచ్చిన మాటను గుర్తుచేసిబాధితులకు న్యాయం చేయాలని సెప్టెంబర్ 6న విజయవాడ ధర్నాచౌక్ నుండి జరిగే జిల్లాలో ఉన్న అగ్రిగోల్డ్ బాధితుల అక్రందన ప్రదర్శన సభలో ఏజెంట్స్ ,కష్టమర్స్ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో నాయకులు జెర్రిపోతుల. దుర్గారావు, పొలమర శెట్టి.శేషు, యెన్నటి. సూరిబాబు, ప్రకాశ్, సిపిఐ మండల కార్యదర్శి చెల్లూరి.నాగరాజు,పార్టీ నాయకులు తాకాశి. వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు. అబ్బులు, కోరిబిల్లి. శంకర్రావు, బోయిన.గోవింద,రేఖ.కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఉద్యోగుల ఆందోళనను అణచివేయడం తగదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సిపిఎస్ రద్దు విషయంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయాలని సెప్టెంబర్ 1న ఆందోళనకు పిలుపు ఇచ్చిన ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులను అడ్డుకోవడం ఆందోళనలో పాల్గొనరాదని పోలీసులతో నోటీసులు జారీ చేయడం ఉద్యోగులను మోసం చేయడమేనని ఇది ముమ్మాటికి నమ్మకద్రోహ ప్రభుత్వంమనీ మాజీ శాసన మండల సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. శనివారం స్థానిక రింగురోడ్డులోనున్న తెలుగుదేశం పార్లమెంటరీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంతో నిన్న జరిగిన చర్చలలోమీకు సిపిఎస్ రద్దు చేస్తే మా నట్లు బోల్ట్ లు ఊడిపోతాయని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చెప్పడం కేంద్ర ప్రభుత్వం అడుగుల మడుగులకు ఎత్తునట్లుగా కనబడుతుందని కేంద్రానికి లొంగి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని తెలుగువాడి ఆత్మగౌరాన్ని ఢిల్లీ నడపట్టిన తాకట్టు పెట్టినట్లుగా తెలుస్తుందని నాగ జగదీష్ అన్నారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు హక్కుల కోసం ఆందోళన చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కుని గతంలో ఏ ప్రభుత్వంలో కూడా ఇటువంటి చర్యలు చూడలేదని ప్రజాస్వామ్య హక్కులను హరించడం ఉద్యమాలను అణిచివేయడం క్రిమినల్ జగన్ రెడ్డి కే చెల్లిందని ఇది దుర్మార్గమైన చర్యలని నాగ జగదీష్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందువారం రోజుల్లో రద్దు చేస్తానని చెప్పి ఉద్యోగులను ఉపాధ్యాయులను మోసం చేస్తూ మూడున్నర సంవత్సరాలు అవుతున్న ఇంకా కథలు చెప్తున్నారని విమర్శించారు. ఆగస్టు 25వ తేదీ నుండిఉపాధ్యాయులకు ఎటువంటి సెలవులు ఇవ్వద్దనిపాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే ఉప సంహరించుకోవాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు ఇళ్లకు పాఠశాలలకు వెళ్లి 149 నోటీస్ ఇవ్వడం ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడమే అన్నారు. 50 మంది ఉపాధ్యాయులపై పెట్టిన క్రిమినల్ కేసులు ఎత్తివేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. శాంతియుతంగా మా సమస్యలను పరిష్కరించండి అని ప్రభుత్వానికి మొరపెట్టు కొని ఉద్యమ బాట నడుపుతున్న ఉద్యోగులు ఉపాధ్యాయు లను అణిచివేయడం నియంత పాలన కు నిదర్శనమని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ఇస్తామంటేనే చర్చలకు వస్తామని సంఘాలు చెబుతున్నప్పటికీ ఉద్యోగులను ఏదో విధంగా భయపెట్టి ఉద్యమాన్ని అణిచివేయాలని చూడడం అప్రజాస్వామ్యమని ఇకపై ఎటువంటి చర్చలు సమావేశాలు లేకుండా బేషరతుగా ఓ పి ఎస్ అమలు చేసి తీరాలని నాగ జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్ని రామకృష్ణ ,షేక్ బాబర్,మళ్ళ గణేష్, సూరేసతిష్, కుప్పిలి జగన్, దూలం ప్రసాద్ మల్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక ఆలయంలో ఘనంగా హెూమాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశిష్ట శ్రావణ మాసం బహుళ అమావాస్య మఖ నక్షత్రం సందర్భంగా నూకంబికా అమ్మవారి ఆలయంలో శనివారం జ్యోతిష్య పండితులు జాడ జగదీష్ శర్మ ఆధ్వర్యంలో మహా తర ప్రత్యాంగిర హెూమం, అమ్మవారికి సహస్ర కుంకమాభిషేకం ఘనంగా నిర్వహించారు.దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. శ్రావణమాసం అన్ని శుక్రవారాలు.కూడా ఉచిత కుంకుమ పూజలు నిర్వహించామని భక్తులు ఆనందం వ్యక్తం చేశారని కార్యనిర్వాహనాధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** డెంగ్యూమలేరియా వ్యాధుల నివారణ నిమిత్తం అనకాపల్లి జోన్ 84 వ వార్డులో వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలబాబు ఆధ్వర్యంలో జంపావారి వీధి ,నెయ్యిలవీది, పెద్దిరాజు పేట ప్రాంతాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులు నివారణ పరిసరాలు పరిశుభ్రత పాటించాలని ప్రజలను కోరారు. నీరు నిల్వ ఉండడం ద్వారా దోమలు ఉత్పత్తి చెంది, దోమ కాటుకు డెంగ్యూ జ్వరాలు వ్యాధులు ప్రబలుతాయని, నీరు నిల్వ ఉండకుండా పరిసరాలన్నీ పరిశు భ్రతగా ఉంచుకొవాలని తగు సూచనలు సలహాలు ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి , టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ హెల్త్ ఆఫీసర్, తెలుగు దేశం పార్టీ నాయకులు.జీవీఎంసీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు పరవాడలో పైలా పుట్టినరోజు వేడుకలకు మంత్రులు రాక



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ వై.సి.పి కార్యాలయం వద్ద ఆదివారం రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు,పరవాడ ఎం.పి.టి.సి పైలా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రివర్యులు బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర భారీ పరిశ్రమలు మరియు ఐ.టి శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బి.వి సత్యవతి,,పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, ,జిల్లాపరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర విచ్చేయుచున్నారు. కావున మండలం లో ఎంపీపీ, జెడ్పీటీసీ,వైస్ ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచులు, వై.సి.పి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు కోరారు.

## వినాయక చవితి ఉత్సవాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి.. సి ఐ ఈశ్వర్ రావు



**పరవాడ, ( విశాఖ సమాచారమ్ ):** వినాయక చవితి ఉత్సవాలకు ఎస్పీ సూచనలు మేరకు పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక పందిళ్ళు/మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వాహకులు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరి అని సీఐ పెది రెడ్ల ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి కొరకు పరవాడ డి.ఎస్.పి. ఆఫీస్ నందు దరఖాస్తులు సమర్పించాలి. సమర్పించిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించిన మీదట అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగా పంచాయతీ, ఫైర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ శాఖ నుండి ముందుగా పొందిన అనుమతి పత్రాలతో పాటు అన్ని వివరాలు పొందుపరిచిన అర్జీని అందించాలి.

పండుగ రోజు నుండి జరిగే ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు మరియు ప్రమాదాలు జరుగకుండా మరియు ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తగా వహించాలని అన్నారు.

.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు మరియు కార్యనిర్వాహకులు బాధ్యత వహించవలసి తెలిపారు.

# పాదాల్లో వాపు ఉంటే హైబీపి ఉన్నట్లేనా



ఈ కారణంగా త్వరగా ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు. హైబీపి లక్షణాలను పట్టించుకోకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. స్ట్రోక్స్, గుండెపోటు వంటి ప్రాణాంతక సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి కొన్ని విషయాలు తెలుసుకుని తీరాల్సిందే.

**పాదాల్లో వాపు..** హైబీపి కారణాంగా గుండె ఎక్కువ పని చేయాల్సి ఉంటుంది. ఎక్కువకాలం ఇలానే ఉంటే గుండె కండరాలు మందంగా అవుతాయి.రక్తసరఫరా కూడా తగ్గుతుంది. ఇది చివరికి మీ చీలమండలంలో ద్రవం ఏర్పడడానికి దారి తీస్తుంది. దీని వల్ల వాపు వస్తుంది.

మీ కాళ్ళను పైకి లేపి కూర్చోవడం వల్ల మీ రక్తం మరింత స్వేచ్ఛగా ప్రవహిస్తుంది. వాపును తగ్గించడంలో సాయపడుతుంది. అయినప్పటికీ, వాపు అనేది ఓ పెద్ద సమస్య లక్షణంగా చెప్పుకోవచ్చు. హైపర్ టెన్షన్ వాపు తాత్కాలిక పరిష్కారాల ద్వారా పరిష్కారమవ్వదు. కాబట్టి సరైన ట్రీట్‌మెంట్ అవసరం.

**రాత్రుళ్ళు టాయిలెట్..** ఇటీవలి అధ్యయనం నోక్టురియా( రాత్రి సమయంలో మూత్ర విసర్జన)ని పరిశీలించింది. రాత్రిపూట మూత్ర విసర్జన చేయడానికి అధిక ఉప్పు తీసుకోవడం, హైబీపితో ముడిపడి ఉందని నిపుణులు చెబుతున్నారు. మూత్రవిసర్జన చేయడానికి రాత్రుళ్ళు లేవడం వల్ల రక్తపోటు వచ్చే అవకాశం 40 శాతం ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు.

రాత్రుళ్లు నోక్టురియా సంఘటలన సంఖ్య పెరగడంతో హైబీపి ప్రమాదం గణనీయంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

**లైంగిక సమస్యలు..** హైబీపి రక్తనాళాల పొరను దెబ్బతీస్తుంది. ఇది ధమనులను గట్టి పడేలా, ఇరుకైనదిగా చేస్తుంది. దీనినే అథెరోస్క్లెరోసిస్ అంటారు. ఇది శరీరంలో రక్తప్రసరణను తగ్గిస్తుంది. ఇది పురుషాంగంపై కూడా ప్రభావం చూపిస్తుంది. దీని వల్ల కొంతమంది పురుషులు అంగస్తంభన సమస్యలు ఎదుర్కొంటున్నారు. హైబీపి స్కలన సమయంలో సమస్యను తీసుకొస్తుంది. లైంగిక కోరికలను తగ్గిస్తుంది. పురుషులు లైంగిక సమస్యలు ఎదుర్కొంటే వైద్యులును కలవడం మంచిది.

అధిక రక్తపోటుని తగ్గించేందుకు అవసరమైన మందులు తీసుకుంటారు. అయితే, వీటివల్ల కూడా కొన్ని దుష్ప్రభావాలు ఉంటున్నాయని నిపుణులు చెబుతున్నారు.

**బీపి లక్షణాలు..** బీపి ఎక్కువగా ఉంటే కనిపించే కొన్ని లక్షణాలని చూద్దాం.

ఛాతీలో నొప్పి, తలతిరగడం, తలనొప్పి, మసకగా కనిపించడం, ముక్కునుండి రక్తం కారటం, శ్వాస సమస్యలు.

ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు కచ్చితంగా వైద్యులను కలిసి చెక్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వారి సలహా మేరకు మెడిసిన్ వాడడం మంచిదని జాగ్రత్తలు తీసుకోవడం మరవొద్దని సూచిస్తున్నారు.

**ఏమేం జాగ్రత్తలు..** డాక్టర్స్ సూచించిన మందులు వాడడంతో పాటు, మీ బీపి ని కంట్రోల్ చేసేందుకు మంచి లైఫ్‌స్టైల్‌ని పాటించాలి. అధికబరువు, ఊబకాయాన్ని తగ్గించాలి. పొత్తికడుపు చుట్టూ ఉన్న బెల్లిని తగ్గించుకునేందుకు క్రమం తప్పకుండా వర్కౌట్ చేయండి. రోజంతా చురుగ్గా ఉండేలా చూసుకోండి. ఆరోగ్యకరమైన, సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోండి. ఉప్పు వాడకాన్ని తగ్గించండి. మద్యపానాన్ని తగ్గించండి. ఒత్తిడిని దూరం చేసే ప్రయత్నం చేయండి.క్రమం తప్పకుండా బీపి లెవల్స్ చెక్ చేయించుకోవడం మంచిది.

# షుగర్ ఉన్నవారు వారం రోజులు ఇలా తింటే మంచిదట




షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉన్నవారికి నీరు మంచిది. నీరు మీ రోజువారి డైట్‌లో చాలా ముఖ్యం. ప్రతిరోజూ 3 నుంచి 4 లీటర్ల నీటిని తప్పనిసరిగా తీసుకోవాలి. దాంతో పాటు నానబెట్టిన మెంతులు, మెంతి గింజలతో రోజూను ప్రారంభించడం మంచిది. వాల్‌నట్స్, బాదం పప్పులు కూడా ఉదయాన్నే తినడం మంచిది. అదే విధంగా 7 డేస్ డైట్ ప్లాన్‌లో మంచి రిజల్ట్ చూసేందుకు గ్రీన్ టీ తీసుకోండి. మీ చక్కెర స్థాయిని నియంత్రించడంలో మీకు సాయపడే పోషకాహార నిపుణులు నిక్కీ సాగర్ రూపొందించి 7 డేస్ట్ డైట్ ప్లాన్ ఇక్కడ ఉంది.

సోమవారం..

బ్రేక్‌ఫాస్ట్ : బాదం, వాల్‌నట్స్‌తో పాటు ఓట్‌మీల్. లో ఫ్యాట్ మిల్క్ వాడడం చాలా మంచిది. ఓట్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. షుగర్‌ని దూరం చేయడంలో ఇది బాగా సాయపడుతుంది.

లంచ్ : 1 రోటీ, కప్పు బ్రౌన్ రైస్. ఓ కప్పు చికెన్ లేదా పనీర్, ఓ గిన్నె పెరుగు తీసుకోవచ్చు.

స్నాక్స్ : ఓ యాపిల్, బెర్రీలతో పాటు చెర్రీలు కలిసిన ఫ్రూట్ బౌల్.

రాత్రి భోజనం : 1 లేదా 2 రోటీలతో పాటు ఓ కప్పు పప్పు, కాలీఫ్లవర్స్, పుట్టగొడుగులు, బ్రోకలీ వీటితో నచ్చిన కూరగాయలను సాటెడ్ చేసి ఓ కప్పు వరకూ తీసుకోవచ్చు.

మంగళవారం :

బ్రేక్‌ఫాస్ట్ : ఎగ్ ఫ్రై లేదా 2 గుడ్ల తెల్లసొనతో గోధుమ రొట్టె, ఆరెంజ్, జామ పండ్లు తీసుకోవచ్చు.

లంచ్ : ఓ కప్పు బ్రౌన్ రైస్ లేదా 1 చపాతీతో పాటు ఫిష్ ఫ్రై లేదా వెజిటేబుల్ ఫ్రైతో పాటు పెరుగు.

స్నాక్స్ : ఓ కప్పు మొలకలు లేదా ఉడికించిన మొక్కజొన్న

రాత్రి డిన్నర్ : 1 లేదా 2 చపాతీలు, కప్పు పప్పు, వెజిటేబుల్ సలాడ్ ఓ కప్పు

బుధవారం :

ఓ కప్పు పోహా లేదా బేసన్ కా చీల లేదా సూచీ చీలా, ఓ ఆమ్లెట్, బ్రెడ్ టోస్ట్ కూడా మంచి ఛాయిస్. ఓ ఆరెంజ్.

లంచ్ : చికెన్, పన్నీర్‌తో కప్పు బ్రౌన్ రైస్, ఓ కప్పు పెరుగు.

స్నాక్స్ : కొన్ని డేట్స్, రోస్టెడ్ నట్స్, మఖానా తీసుకోవచ్చు.

డిన్నర్ : హోల్ గ్రెయిన్ పాస్తా, కొన్ని టాస్ట్ గ్రీన్ వెజిటేబుల్స్.

గురువారం :

బ్రేక్‌ఫాస్ట్ : ఆరెంజ్ లేదా జామపండుతో వెజిటేబుల్ స్టఫ్డ్ పరాఠా

లంచ్ : బచ్చలి కూర లేదా ఎగ్ కర్రీతో రైస్.

స్నాక్స్ : వెజిటేబుల్ సూప్ లేదా చికెన్ కొత్తిమీర సూప్

డిన్నర్ : ఓ కప్పు క్వినోవా, ఓ కప్పు పప్పు.

శుక్రవారం ..

బ్రేక్ ఫాస్ట్ : బ్రౌన్ బ్రెడ్ శాండ్‌విచ్, యాపిల్, ఎగ్ పోచ్.

లంచ్ : అన్నం లేదా 1 చపాతీలో చికెన్ స్టూ, పెరుగు

స్నాక్ : మఖానా ఫ్రై, సూప్

డిన్నర్ : ఉడికించిన కూరగాయలు, సాటెడ్ మష్రూమ్‌తో చపాతీ.

శనివారం ..

బ్రేక్‌ఫాస్ట్ : తాజా ఆరెంజ్ జ్యూస్‌తో ఉప్మా, పోహా లేదా ఇడ్లీ.

లంచ్ : వెజిటేబుల్ సలాడ్‌తో పాటు ఫిష్‌ఫ్రై లేదా ఎగ్ కర్రీతో అన్నం లేదా చపాతీ.

స్నాక్స్ : ఎక్కువ ప్రొటీన్ పనీర్ కట్‌లెట్స్, మొక్కజొన్న, శనగలతో మసాలా చాట్.

డిన్నర్ : పరాఠా, శనగల మసాలా.

ఆదివారం..

బ్రేక్‌ఫాస్ట్ : తాజా పండ్ల రసంతో పాటు ప్లెయిన్ దోశ లేదా మూంగ్ చీలా లేదా దాలియా.

లంచ్ : దాల్ మఖానీతో అన్నం లేదా చపాతీ మరియు కప్పు సలాడ్.

స్నాక్స్ : కాకర, అరటి చిప్స్

డిన్నర్ : వెజిటేబుల్ పులావ్ లేదా ఎగ్ పులావ్

ఈ 7 రోజుల హెల్దీ ఫుడ్‌తో మీ డయాబెటిక్ మీల్ ప్లాన్‌ని ప్రారంభించండి.

# కిడ్నీ సమస్యలు ఉన్నవారు నిమ్మరసం తాగవచ్చా? అలా తాగితే ఏమవుతుందో తెలుసా?



నిమ్మకాయ మీకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నిమ్మకాయలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది, ఇది కాల్షియం శోషణను మెరుగుపరుస్తుంది, ఇది సరైన ఎముక సాంద్రతను నిర్వహించడానికి ముఖ్యమైనది. నిమ్మ నీరు ఒక రిఫ్రెష్ డ్రింక్. అందుకే లెమన్ డ్రింక్‌ని చాలా మంది ఇష్టపడతారు. కిడ్నీ రోగులు ఏమి తినాలి, త్రాగాలి మరియు దూరంగా ఉండాలి అనే విషయంలో చాలా గందరగోళం ఉంది.

నిమ్మకాయ మీకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నిమ్మకాయలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది, ఇది కాల్షియం శోషణను మెరుగుపరుస్తుంది, ఇది సరైన ఎముక సాంద్రతను నిర్వహించడానికి ముఖ్యమైనది. నిమ్మ నీరు ఒక రిఫ్రెష్ డ్రింక్. అందుకే లెమన్ డ్రింక్‌ని చాలా మంది ఇష్టపడతారు. కిడ్నీ రోగులు ఏమి తినాలి, త్రాగాలి మరియు దూరంగా ఉండాలి అనే విషయంలో చాలా గందరగోళం ఉంది.

అందువల్ల, వారు చాలా పానీయాలకు దూరంగా ఉండాలి. చాలా మంది తాగే లెమన్ వాటర్ తమకు మంచిదా అని కిడ్నీ పేషెంట్లు ఆశ్చర్యపోవచ్చు. కిడ్నీ రోగులకు నిమ్మరసం మంచిదా? ఇది చెడ్డదా అనే దాని గురించి మీరు ఈ కథనంలో తెలుసుకోవచ్చు.

మూత్రపిండాల వ్యాధికి నిమ్మరసం మంచిదా? రక్తం నుండి విషాన్ని మరియు వ్యర్థాలను తొలగించడానికి మన మూత్రపిండాలు బాధ్యత వహిస్తాయి. రక్తపోటును నియంత్రించడంలో, ఎముకల ఆరోగ్యాన్ని, క్రియేటినిన్ మరియు యూరిక్ యాసిడ్ వంటి రసాయనాల స్థాయిలను నిర్వహించడంలో మూత్రపిండాలు పాత్ర పోషిస్తాయి.

ప్రమాదకరమైన సమస్యలకు దారి తీస్తుంది మీ మూత్రపిండాలు మీ రక్తాన్ని ఫిల్టర్ చేయలేకపోవడాన్ని దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి అంటారు. అంటే రక్తంలో విషపదార్థాలు, వ్యర్థ పదార్థాలు కలిసిపోతాయన్నమాట. ఇది స్ట్రోక్స్ మరియు గుండె జబ్బులు వంటి ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.

నిమ్మ నీరు విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు మరియు సిట్రిక్ యాసిడ్ పుష్కలంగా ఉండే లెమన్ వాటర్ తాగడం వల్ల దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్నవారు సురక్షితంగా ఉంటారు.

నిమ్మరసం నీరు క్రియేటినిన్ తగ్గించడంలో సహాయపడుతుందా? లెమన్ వాటర్ తీసుకోవడం వల్ల క్రియాటినిన్ స్థాయిలను తగ్గించడంలో తక్కువ ప్రభావం ఉంటుంది. కానీ అది దాని అభివృద్ధికి దోహదపడదు. క్రియాటినిన్ వ్యర్థ రసాయనం. ఇది మన కండరాలపై అరిగిపోయిన ఫలితం. ఒక వ్యక్తికి ఎంత ఎక్కువ కండరాలు ఉంటే రక్తంలో అంత క్రియేటినిన్ ఉంటుంది.

క్రియేటిన్ స్థాయిలు మూత్రపిండాల ద్వారా విసర్జించే క్రియాటినిన్ మొత్తాన్ని క్రియాటినిన్ క్లియరెన్స్ అంటారు. ఆరోగ్యవంతమైన వ్యక్తిలో, క్రియేటినిన్ స్త్రీలకు నిమిషానికి 95ml మరియు పురుషులకు నిమిషానికి 120ml. క్రియేటినిన్ క్లియరెన్స్ వయస్సు, పరిమాణం మరియు మూత్రపిండాల పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. నిమ్మరసం లేదా నిమ్మరసం తీసుకోవడం వల్ల క్రియాటినిన్ స్థాయిలు పెరగవు లేదా తగ్గవు.

నిమ్మకాయ కిడ్నీలకు చెడ్డదా? నిమ్మరసం తాగడం వల్ల దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్నవారి పరిస్థితి మరింత దిగజారదు. అధికంగా తీసుకుంటే, అది ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఎక్కువ నిమ్మరసం నీరు వికారం, విరేచనాలు మరియు వాంతులు కలిగిస్తుంది. ఇది మూత్రవిసర్జనగా కూడా పనిచేస్తుంది, అంటే ఇది శరీరంలోని ద్రవాల విసర్జనను పెంచుతుంది, దీని ఫలితంగా తరచుగా మూత్రవిసర్జన జరుగుతుంది.

నిమ్మరసం తాగడానికి ఇదే సరైన సమయం లెమన్ వాటర్ తాగడానికి సరైన సమయం ఎప్పుడూ ఉండదు. ఇది శరీరంలో ఆల్కలీన్ వాతావరణాన్ని సృష్టిస్తుంది. కాబట్టి ఉదయాన్నే నిమ్మరసం తాగడం మంచిది. మీరు ప్రశాంతమైన నిద్ర తర్వాత మేల్కొన్నప్పుడు, మీ శరీరం అన్ని విషపదార్థాలను బయటకు పంపుతుంది మరియు pH సమతుల్యతను కాపాడుకోవడంలో సహాయపడుతుంది.

ఆరోగ్యకరమైన మూత్రపిండాల పనితీరు నిమ్మరసంలో అల్లం, తేనె కలిపి తాగాలి. పానీయంలోని యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ మైక్రోబయాల్ కంటెంట్ మూత్రపిండాల ఆరోగ్యకరమైన పనితీరుకు మద్దతు ఇస్తుంది.

# విటమిన్-ఈ వల్ల ప్రయోజనాలు తెలుసుకుంటే వదిలిపెట్టరు




విటమిన్లు, ఖనిజాలు మరియు బొటానికల్స్ చర్మాన్ని మృదువుగా మరియు ప్రకాశవంతంగా మార్చే మాయిశ్చరైజింగ్ పవర్‌హౌస్‌లుగా భావిస్తారు. ఆ జాబితాలో విటమిన్-ఈ కూడా ఒకటి. కొంత మంది దీనిని సప్లిమెంట్‌గా కూడా తీసుకుంటారు. అయితే చర్మ ఆరోగ్యానికి విటమిన్-ఈ నిజంగా ప్రయోజనకరమేనా..? చర్మ సంరక్షణలో విటమిన్-ఈ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందా..? చర్మం పొడిబారడం, ముడతలకు చికిత్సగా చక్కగా పని చేస్తుంది.

విటమిన్-ఈ అంటే ఏమిటి? ఎలా సాయపడుతుంది? విటమిన్-ఈ అనేది కొవ్వులో కరిగే విటమిన్. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మీ శరీరం అంతటా కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడుతుంది. ఇది స్కిన్ ఆయిల్ లో లభిస్తుంది. ఇది మీ చర్మంలో తేమను ఉంచడానికి సహజమైన అవరోధాన్ని సృష్టిస్తుంది. కాబట్టి ముఖం వంటి జిడ్డు గల చర్మ ఉపరితలాలు, విటమిన్-ఈ ని ఎక్కువ మొత్తంలో కలిగి ఉంటాయి. మరియు జిడ్డు చర్మం ఉన్న వారిలో సెబమ్(స్కిన్ ఆయిల్) ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది.

విటమిన్-ఈ స్థాయిలతో పాటు సెబమ్ సహజంగా వయస్సుతో తగ్గుతుంది. విటమిన్-ఈ కూడా అతినీలలోహిత కాంతి మూలాల ద్వారా క్షీణిస్తుంది: లి సూర్యకాంతి లి చర్మశుద్ధి పడకలు లి కొన్ని ఫ్లోరోసెంట్, హాలోజన్ మరియు ప్రకాశించే లైట్ బల్బుల్లో విటమిన్-ఈ ఉంటుంది.

విటమిన్-ఈ చర్మానికి ఎలా ఉపయోగపడుతుంది? విటమిన్-ఈ అనేది గొప్ప మాయిశ్చరైజర్ గా పని చేస్తుంది. కానీ ఇది ప్రత్యక్ష ఔషధ పాత్రను కలిగి ఉంటే చాలా అధ్యయనాలలో అస్పష్టంగా ఉంది. దాని ప్రభావాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి. ఇది సాధారణ చర్మం వృద్ధాప్యం మరియు తేమ లేకపోవడంతో కొంచెం సహాయపడటం మినహా ఏదైనా నిర్దిష్ట చర్మ పరిస్థితికి చికిత్స చేయదు.

మాయిశ్చరైజర్లలో, విటమిన్-ఈ: చర్మం తేమ కోల్పోకుండా ఆపుతుంది. కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

అలాగే విటమిన్-ఈ యూవీ కిరణాలను గ్రహిస్తుంది. వాటి తీవ్రతను తగ్గిస్తుంది. సూర్య రశ్మి వల్ల కలిగే ప్రభావాన్ని తగ్గిస్తుంది. వాపు. ఎర్రబడటం. గట్టిపడటం ఇన్ని ఉపయోగాలు ఉన్నప్పటికీ.. విటమిన్-ఈ ను సన్ స్క్రీన్ ఆయిల్ కు ప్రత్యామ్నాయంగా చూడవద్దని వైద్యులు చెబుతున్నారు. రెండు రకాల UV కాంతి చర్మాన్ని దెబ్బతీస్తాయి. అతినీలలోహిత A (UVA) మరియు అతినీలలోహిత B (UVB). విటమిన్-ఈ కొంత UVB కాంతిని గ్రహించగలదు, కానీ అన్నింటినీ కాదు. అదనంగా, విటమిన్-ఈ UVA కాంతికి వ్యతిరేకంగా రక్షించదు. ఇది సన్ బర్న్ మరియు చర్మ క్యాన్సర్ కు దారి తీస్తుంది. అనేక అధ్యయనాలు విటమిన్-ఈ చర్మ క్యాన్సర్‌లను నిరోధించదు. చికిత్స చేయడంలో సహాయపడదని నిరూపించాయి. కాబట్టి, మీ చర్మాన్ని రక్షించుకోవడానికి సన్‌స్క్రీన్‌ను అప్లై చేసే మీ దినచర్యను కొనసాగించడం చాలా ముఖ్యం.

చర్మ ఆరోగ్యానికి విటమిన్-ఈ ఎలా ఉపయోగించాలి? మీ చర్మాన్ని రక్షించుకోవడానికి మీరు విటమిన్-ఈని ఉపయోగించే అనేక మార్గాలు ఉన్నాయి. చర్మంపై స్వచ్ఛమైన విటమిన్ ఇ నూనెను రుద్దండి. పొడి, ఫ్లాకీ స్కిన్ ఉన్న వారు విటమిన్-ఈ ని ఉపయోగించడం వల్ల ప్రయోజనం పొందే అవకాశం ఉంది. ఎందుకంటే ఇది తేమను పెంచుతుంది. కానీ మీరు జిడ్డుగల, మొటిమలకు గురయ్యే చర్మం కలిగి ఉంటే, మీకు అదనపు విటమిన్-ఈ అవసరం లేదు. మీ సెబమ్ ఉత్పత్తిలో మీరు తగినంతగా పొందుతారు. సమయోచిత విటమిన్-ఈ నూనె ఉపరితలంలోకి చొచ్చుకుపోతుంది. చర్మం యొక్క ఎగువ మరియు మధ్య పొరలను రక్షిస్తుంది. తమ చర్మం తక్కువ పొడిగా మరియు దురదగా ఉండటానికి అవసరమైన వ్యక్తుల కోసం, విటమిన్-ఈ మంచి పని చేస్తుంది.

విటమిన్ ఇ ఉన్న ఉత్పత్తిని ఉపయోగించండి విటమిన్-ఈ కలిగి ఉన్న మాయిశ్చరైజర్ ను ఉపయోగించడం వల్ల చర్మ కణాలను చెక్కుచెదరకుండా ఉంచుతుంది. ఇది ఇతర పదార్థాలను చర్మంలోకి చొచ్చుకుపోకుండా మరియు చికాకు కలిగించకుండా నిరోధిస్తుంది. దీన్ని మీ చర్మ సంరక్షణ దినచర్యలో చేర్చడానికి విటమిన్-ఈ. లేబుల్‌లను కలిగి ఉన్న ఉత్పత్తుల కోసం చూడండి. వీటిని సాధారణంగా టోకోఫెరోల్ లేదా టోకోట్రినాల్‌గా జాబితా చేయండి. 0.1% తక్కువగా ఉండే మాయిశ్చరైజర్లు చర్మంలో విటమిన్ ఇ స్థాయిలను మెరుగుపరుస్తాయి. విటమిన్ సి మరియు ఇ రెండింటినీ కలిగి ఉన్న ఉత్పత్తులు మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు కలిసి మెరుగ్గా పనిచేస్తాయి.

విటమిన్-ఈని తీసుకోండి మీరు మీ ఆహారంలో తగినంత విటమిన్-ఈని పొందాలి. ఆహారం ద్వారా విటమిన్-ఈ పొందలేనప్పుడు దానిని సప్లిమెంట్ ద్వారా కూడా పొందవచ్చు. అంతర్గత యాంటీ ఆక్సిడెంట్లు సూర్యరశ్మి వంటి బాహ్య బెదిరింపుల నుండి మమ్మల్ని రక్షించడంలో సహాయపడతాయని పలు అధ్యయనాల్లో తేలింది.

విటమిన్-ఈ అధికంగా ఉండే ఆహారాలు: పొద్దుతిరుగుడు విత్తనాలు, నూనె. గింజలు. మొక్కజొన్న నూనె. పాలకూర. బ్రోకలీ. కివి. మామిడి.

# వర్షాకాలంలో కేశాల సంరక్షణ ఎలా, మీ కోసం సులభమైన చిట్కాలు



ధృఢమైన, నిగనిగలాడే కేశాలు ఉండాలనేది ప్రతి అమ్మాయి కోరిక. ఎందుకంటే అందమైన కేశాలు అమ్మాయి అందాన్ని ద్విగుణీకృతం చేస్తాయి. కానీ వర్షాకాలంలో కేశాల సంరక్షణ ఎలా అనేది సమస్యగా మారుతుంటుంది. ఈ క్రమంలో మీ కోసం కొన్ని టిప్స్..

అమ్మాయిలకు అందం పెంచేది అందమైన కేశాలే. కానీ వర్షాకాలంలో తరచూ కేశాలకు సంబంధించిన సమస్యలు ఎదురౌతుంటాయి. జుట్టు రాలడం, డ్రైగా ఉండటం, నిర్జీవంగా ఉండటం వంటివి ప్రధాన సమస్యలు. జుట్టు ఆరోగ్యంగా లేనప్పుడే ఇలాంటి సమస్యలు కన్పిస్తాయి. ఆధునిక బిజీ ప్రపంచంలో జీవనశైలి, దుమ్ము, ధూళికి ఎక్స్‌పోజ్ అవడం వల్ల జుట్టుకు సంబంధించిన ఈ సమస్యలు తలెత్తుతుంటాయి.

కేశాలకు సంబంధించి ప్రధాన సమస్య నిర్జీవంగా ఉండటం. కేశాల్ని హైడ్రేట్‌గా ఉంచేందుకు కొబ్బరి నూనె తప్పకుండా రాయాలి. రాత్రంతా జుట్టుకు కొబ్బరి నూనె పట్టించి..ఉదయం మైల్డ్ షాంపూతో స్నానం చేస్తే మంచి ఫలితాలుంటాయి. ఇలా చేయడం వల్ల హెయిర్ ఫాలిక్యుల్స్ ఆరోగ్యంగా ఉంటాయి. ఫలితంగా కేశాలు దట్టంగా పటిష్టంగా ఉంటాయి.

ప్రతి మూడు నెలలకోసారి ట్రిమ్మింగ్

కేశాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి మూడు నెలలకోసారి ట్రిమ్ చేయాలి. దీనికోసం స్ప్లిట్ ఎండ్స్ కట్ చేస్తుంటే మరింత బలంగా మారతాయి. తరచూ హెయిర్ ట్రిమ్మింగ్ చేయడం వల్ల కేశాల వాల్యూమ్ పెరుగుతుంది. బయటకు వెళ్లేటప్పుడు ఎండ, వాన, వేడికి ఎక్స్‌పోజ్ కాకుండా కేశాల్ని కవర్ చేసుకోవాలి. స్టాల్, క్యాప్ లేదా టవల్‌తో కవర్ చేయవచ్చు. ముఖ్యంగా ఎండకు ఎక్స్‌పోజ్ కాకుండా చూసుకోవాలి. సీజన్ ఏదైనా సరే..షాంపూ వాడిన తరువాతే కండీషనర్ వాడాలనేది గుర్తుంచుకోవాలి. ఇలా చేయడం వల్ల కేశాల్లో డ్రైనెస్ తగ్గి..హైడ్రేట్‌గా ఉంటాయి.

## శీతల గిడ్డంగుల ప్రతిపాదనలు సమర్పించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** సాలూరు మార్కెట్ కమిటీ పరధి సాలూరులో శీతలీకరణ గిడ్డంగుల ప్రతిపాదనలు తక్షణం సమర్పించాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ పనులపై జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ శాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. సాలూరు, పాచిపెంటలలో రెండు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగుల ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పార్వతీపురం రైతు బజార్లో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంపై సమగ్ర పరిశీలన చేసి సంర్పించవలసినదిగా ఆదేశించారు. పాలకొండ రైతు బజార్ కు డి.సి.ఎం.ఎస్ నుండి అద్దె ప్రాతిపదికన స్థలం సేకరించుటకు ప్రతిపాదనలు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమీషనర్ కు సంర్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ శాఖ అధికారి యల్ .ఆశోక్ , ప్రత్యేక శ్రేణి కార్యదర్శి బి. శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు




**పార్వతీపురం మన్యం, /పాలకొండ, (విశాఖ సమాచారమ్):** లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవని రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షల చట్టం నివారణ సబ్ డిస్ట్రిక్ట్ స్థాయి కమిటీ సమావేశం పాలకొండ ఏరియా ఆసుపత్రి సమావేశ మందిరంలో శని వారం జరిగింది. ఏదైనా ఆసుపత్రిలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొదటిసారి తప్పు చేస్తే మూడు సంవత్సరాల జైలు శిక్ష, 10 వేలు జరిమానా, రెండవ తప్పుకు ఐదు సంవత్సరాల జైలు, రూ.50 వేలు జరిమానా, మూడవసారి తప్పు చేస్తే ఐదు సంవత్సరాల జైలు, వైద్యుని పట్టా నిషేధం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆమె కోరారు. గ్రామ, మండల స్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన సమావేశాలు జరగాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డెప్యూటీ డి.ఎం.హెచ్. ఓ బి.శ్రీనివాస రావు, వైద్యులు రవీంద్ర కుమార్, భారతి, పద్మావతి, పోలీసు ఇన్స్పెక్టర్ శంకర రావు, న్యాయ నిపుణులు వై. లక్ష్మణ రావు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎల్.సంపత్ కుమారి, దుర్గారావు, రమేష్ బాబు, యోగేశ్వర రెడ్డి, సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలో ఉండేందుకు యోగాను అభ్యసించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** యోగాను అభ్యసించడం వలన యువత పెడత్రోవ పట్టకుండా సన్మార్గంలో నడుస్తారని విశాఖకు చెందిన భారత స్వాభిమాన ట్రస్ట్ ప్రతినిధులు సాయి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక జార్జ్ క్లబ్ లో భారత స్వాభిమాన్ ట్రస్ట్ మరియు పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో వంద రోజులుగా యోగా శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు శతదినోత్సవ ఉత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాయి నాగేశ్వరరావు, టి ఎస్ వి ప్రసాద్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ భీశెట్టి దొరమ్మ నాయుడు శిక్షణలో జరుగుతున్న యోగా తరగతులు పట్టణంలో విస్తరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీవీఎంసీ కూడా యోగ శిక్షణ తరగతుల ఏర్పాటుకు తమ వంతు సహకారం అందిస్తుందన్నారు. ఆసక్తి గలవారు జీవీఎంసీకి అనుమతి కోరుతూ దరఖాస్తు చేయాలన్నారు. భవిష్యత్తులో 100 గంటలు యోగా తరగతులు నిర్వహించి తలపెట్టమని అందులో పాల్గొన్న వారికి రాందేవ్ బాబా నుండి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో యోగా గురువు దొరమ్మ నాయుడును ఘనంగా సత్కరించారు. యోగ శిక్షణ తరగతులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని జార్జి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బుద్ధ కాశీ , మల్ల చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో యోగ గురువులు పి ప్రభాకరమూర్తి వైకే ప్రభాకర్ పి శైలజ జార్జి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ చవితిన నర్సింగరావు ఆళ్ల సూర్య రామకృష్ణ బిఎస్ ఎం.కె జోగి నాయుడు,విల్లూరి శ్రీనివాసరావు, కోలపర్తి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు ఇ - క్రాప్ లో ఉండాల్సిందే



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఇ - క్రాప్ లో నమోదు ఉంటేనే ధాన్యం కొనుగోలు జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఈ మేరకు శని వారం ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న ఖరీఫ్ 2022-23 సీజనకు సంబంధించి జిల్లాలో ధాన్యము పంట ప్రక్రియ ప్రారంభమైందని, నిబంధనల ప్రకారం ఇ పంట నమోదు చేసుకున్న రైతుల వద్ద నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ ఇప్పటికే ఇ పంట నమోదు ప్రక్రియను ప్రారంభించిందని చెప్పారు. జిల్లాలో 306 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఇ పంటలో తమ పేర్ల నమోదు పరిస్థితిని రైతులు పరిశీలించి అవసరమైతే దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో వెంటనే నమోదును చేసుకోవాలని కోరారు. ఇ-పంట లో పేర్లు నమోదు కాకపోతే మండల వ్యవసాయాధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు. రైతులు అందరూ ఇ-పంట నమోదును వెంటనే పూర్తిచేసుకుని, పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందుటకు ఇప్పటి నుండే శ్రద్ధ వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆరోగ్య కరదీపిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరి రక్షణకు ఉపయోగ పడే విధంగా గిరిజన సంక్షేమ శాఖ విద్యా విభాగం ముద్రించిన మన ఆరోగ్యం- మన చేతుల్లోనే అనే కరదీపికను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , ఐటిడి ఏ మందిరంలో పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ శుక్రవారం ఐటిడిఏ సమావేశ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికి అనారోగ్య సమస్య లను లక్షణాలను ఆధారంగా స్క్రీనింగ్ సత్వర నిర్ధారణతో సరైన చికిత్స సకాలంలో అందించాలనే లక్ష్యంతో ఈ కరదీపిక రూపొందించడం జరిగిందన్నారు . తలిదండ్రులతోపాటు విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రధమ చికిత్స అందించడానికి తగిన పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు . ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా ఆరోగ్య కరదీపిక రూపొందించారన్నారు . విద్యార్థుల దినచర్య , పాఠశాలలు , ఆరోగ్యం , పరిశుభ్రత , వివిధ రకాల వైద్య పరీక్షలపై అవగాహన కలిగే విధంగా శరీర విభాగాలు , చెవి , కంటి స్క్రీనింగ్ , దంత పరీక్షలు , నోరు గొంతు వైద్య పరీక్షలు వంటి ప్రశ్నావళి గురించి పొందుపరచారన్నారు . ఆశ్రమ పాఠశాల కరదీపిక గిరిజన విద్యార్థులకు వైద్య పరీక్షలు అందించడానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె . శివ శ్రీనివాసు , సబ్ కలెక్టర్ వి . అభిషేక్ , గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఐ . కొండలరావు వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ఉపకార వేతనాల పోర్టల్ లో నమోదు కావాలి

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జాతీయ ఉపకార వేతన పరీక్షలో ఎంపికైన విద్యార్థులు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ లో ఆగస్టు 30వ తేదీ లోగా నమోదు కావాలని జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. జాతీయ ఉపకార వేతనాలకు ఎంపిక అయిన ప్రతీ విద్యార్థి www.scholarships.gov.in పోర్టల్ లో జరిగిన దిగా నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఎంపిక అయిన విద్యార్థులు ఫ్రెష్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా చరవాణికి వచ్చిన యూజర్ ఐడి మరియు పాస్ వర్డ్ ద్వారా లాగిన్ అయ్యి అప్లికేషన్ ను అప్లోడ్ చేయవచ్చని వివరించారు. రిజిస్ట్రేషన్ లో ఆధార్ వివరములు, తల్లి లేదా తండ్రితో జాయింట్ అకౌంట్ ఉన్న బ్యాంక్ ఖాతా వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు. బ్యాంక్ ఖాతాకు విద్యార్థి ఆధార్ మాత్రమే అనుసంధానించాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థి వివరాలు మెరిట్ లిస్ట్ లో ఉన్న విధంగా మాత్రమే ఆధార్, బ్యాంక్ ఖాతాలలో ఉండాలని ఆయన సూచించారు. ఉపకార వేతనాలకు ఎంపిక అయిన ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.12 వేలు బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని చెప్పారు. విద్యార్థి వివరాలలో దిద్దుబాట్లు ఉంటే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని, విద్యార్థి కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్, అంగవైకల్యం ఉన్నవారు అంగవైకల్య ధృవీకరణ పత్రం మొదలగు పత్రాలు సమర్పించాలని ఆయన అన్నారు. పోర్టల్లో నమోదు చేయని విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు కాదని, ఒకరికి ఒకే ఉపకార వేతనం అనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇతర ఉపకార వేతనాలు పొందుచున్న విద్యార్థులు ఆయా ఉపకార వేతనాల నుండి ఉపసంహరించుకోవలసి ఉంటుందని ఆయన వివరించారు. నవంబరు 2018, 2019, ఫిబ్రవరి 2020 సంవత్సరాలలో ఈ పరీక్ష వ్రాసి ఎంపికై పోర్టల్ లో రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులు ఈ సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు అప్లోడ్ చేసిన ఫ్రెష్, రెన్యువల్ అప్లికేషన్ ను సంబంధిత పాఠశాల, కళాశాల నోడల్ ఆఫీసర్ లాగిన్ ద్వారా వెరిపై వెరిపై చేయించి, తదుపరి జిల్లా విద్యాశాఖాధికారి లాగిన్ ద్వారా వెరిఫై చేయించుకోవాలని ఆయన వివరించారు. విద్యార్థులు తమ పోర్టల్ అప్లికేషన్ ప్రింట్ కు ధృవపత్రాలను జతపరచి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. విద్యార్థి లాగిన్ ద్వారా అప్లికేషన్ స్థితి తనిఖీ చేసుకావాలని, దీనిని ఎన్.ఎస్.పి ఆండ్రాయిడ్ యాప్ ద్వారా గాని ఉమాంగ్ యాప్ ద్వారా గాని మొబైల్ ఫోన్లో తనిఖీ చేసుకొనవచ్చన్నారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎంపికైన ప్రతి విద్యార్థి 30వ తేదీ లోపు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసుకొనుటకు సహకరించాలని ఆయన ఆదేశించారు.

## 3 వ వార్డులో గడప గడపకు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం వివేకానంద కాలనీ 2వ సచివాలయం, 3వ వార్డు పరిధిలో శాసన సభ్యులు అలజంగి జోగారావు సారధ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శు క్ర వారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు సంవత్సరాల కాలంలో చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు కాని వారి వివరాలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. సచివాలయం పరిధిలో సమస్యల పరిష్కారానికి ముఖ్య మంత్రి రూ.20 లక్షలు చొప్పున మంజూరు చేసారని ఆ మొత్తంతో మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్ పర్సన్ కే.రుక్మిణీ, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ వి శంకర్రావు, మాజీ వైస్ చైర్మన్ బి జయబాబు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎల్ ఆర్ స్వామికి గిడుగు పురస్కారం



**విజయనగరం :** దేశభాలందు తెలుగు లెస్స అని ప్రముఖ సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఎల్ ఆర్ స్వామి అన్నారు. శనివారం తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మహారాజా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నేటి తరం పట్టుదల, క్రమశిక్షణ గిడుగు రామమూర్తిపంతులు నుండి స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. భాష ఔన్నత్యమును పెంచే విధంగా ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని, సాహిత్యం సముద్రం వంటిదని, దానిని అభ్యసించడం నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాషా పరిరక్షణ సమితి 2022 సంవత్సరానికి ప్రకటించిన గిడుగు పురస్కారాన్ని డాక్టర్ ఎల్ ఆర్ స్వామికి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బెలగాం భీమేశ్వరరావు సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణలు ప్రదానం చేసారు. మహారాజా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యకాంతి, తెలుగు విభాగం అధిపతి డాక్టర్ శశికళ, గిడుగు రామమూర్తి తెలుగు భాషకు చేసిన సేవలను వివరించారు. తౌలుత గేట్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గురాన అయ్యలు జ్యోతి ప్రజ్వలనం చేసి సభను ప్రారంభించారు.ఈ సమావేశంలో సమితి సలహాదారు సుభద్రాదేవి, శిరేల సన్యాసిరావు, భోగరాజు సూర్యలక్ష్మి, భైరవభట్ల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారానికి భాగస్వాములు కావాలి



**శ్రీకాకుళం:** నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు భాగస్వాములు కావాలని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (గృహ నిర్మాణాలు) రాహుల్ పాండే పేర్కొన్నారు. జిల్లాలో చేపడుతున్న గృహ నిర్మాణాలపై కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతింటి కల సాకారం చెయ్యాలనే తాపత్రయం పడుతున్న ప్రభుత్వానికి, పేద ప్రజల సంతోషానికి మధ్య వారధులుగా నిలవాలని గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లను కోరారు. గత 10 మాసాల్లో జిల్లా ప్రగతి బాగుందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలలో 33శాతం గృహ నిర్మాణాలు డిసెంబర్2022 నాటికి, 50 శాతం మార్చి 2023 నాటికి, 70-80 శాతం జూన్ 2023 నాటికి, అలాగే శతశాతం నిర్మాణాలు 2023 డిసెంబర్ నాటికి పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. శత శాతం పూర్తయ్యేందుకు ఇంకా 16 మాసాల వ్యవధి ఉన్నందున అందుకు తగిన విధంగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. 33 శాతం నిర్మాణాలను ఈ డిసెంబర్ నాటికి పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు 32వేల 5వందల గృహాలు బేస్మెంట్ స్థాయిలో ఉన్నందున వాటిని పూర్తి చేసేందుకు మూడు మాసాల వ్యవధి సరిపోతుందని, కావున వీలైనంత త్వరగా వాటిని పూర్తిచేయాలని అన్నారు. నలభై వేలు మంది స్వంత స్థలాలు గల గృహ యజమానులు ఉన్నందున వారిని చైతన్యపరచి పూర్తయ్యేలా చర్యలు చేపడితే జిల్లా మరింత ప్రగతిని సాధించవచ్చని సూచించారు. అయితే స్వంత స్థలాలు కలిగిన వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి, సక్రమంగా ఉన్నపుడే తదుపరి చర్యలు చేపట్టాలని చెప్పారు. పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ పథకం అమలులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జరుగుతున్న విషయాన్ని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమానికి నిధుల సమస్య లేదని, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వాటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రతి లే అవుట్లలో చదును చేసే కార్యక్రమంతో పాటు నిర్మాణాలకు అవసరమైన నీటి సౌకర్యం కల్పించాలని, జిల్లాలో నీటి సమస్య లేదని పేర్కొన్నారు. అలాగే సిమెంట్, ఇసుక, ఐరన్ తదితర సమస్యలు కూడా లేవని, అవసరమైన వాటికి ప్రతిపాదనలు సమర్పిస్తే మంజూరుచేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని ఆరు గ్రామీణ ప్రాంతాలతో పాటు మూడు అర్బన్ ప్రాంతాల్లో గల నీటి సమస్యను ప్రత్యేక కార్యదర్శి దృష్టికి తీసుకురాగా, తదుపరి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రతి లేఅవుట్లలో అప్రోచ్ రోడ్లు, విద్యుత్ తదితర ఏర్పాట్లు కూడా చేయాల్సి ఉందని, విద్యుత్ కొరకు జెజెఎం, పంచాయతీరాజ్, జిల్లా నిధులను వినియోగించుకోవచ్చని వివరించారు. ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లి పేదల సొంతింటి కలను సాకారనికి కృషి చేయాలని కోరారు. నిర్మాణాలు జోరుగా సాగేందుకు ఉన్న ఏ అవకాశాన్ని వదులుకోరాదని, నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునే వరకు అహర్నిశలు శ్రమించాలని హితవు పలికారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో జిల్లా ప్రగతి బాగానే ఉన్నప్పటికీ మరింత ముందుకు వెళ్లేలా అధికారులు కృషిచేయాలని దిశా నిర్దేశం చేశారు.నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటూ ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సాహించాలని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణాలకు అవసరమైన సామగ్రిని సకాలంలో అందజేయాలని, బిల్లుల ప్రక్రియను ఎప్పటికపుడు పూర్తిచేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని లేఅవుట్లలో తాజా పరిస్థితిపై పరిశీలించిన ఆయన పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఒకే మాదిరి పురోగతి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన పిఎంఏవై గ్రామీణ్, అర్బన్ పథకాలపై కూడా ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. ఇందులో మొదటగా మ్యాపింగ్, తదుపరి జియో టాగింగ్ అనంతరం రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని తెలిపారు.వాటిలో ఉండే సాంకేతిక సమస్యలను అధిగమించాలని స్పష్టం చేశారు.

గృహ నిర్మాణ శాఖ పథక సంచాలకులు ఎం.గణపతిరావు మాట్లాడుతూ గృహ నిర్మాణాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా ఆరవ స్థానంలో ఉందని తెలిపారు. సుమారు 33 వేల గృహాలు బేస్మెంట్ లెవెల్లో ఉన్నాయని, వాటిని నిర్ణీత సమయంలో చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోజు వారీ ప్రగతిని సమీక్షించుకుంటూ, ఇంజనీరింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని వివరించారు. నిర్ణీత గడువులోగా పూర్తిచేసేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమీక్ష సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పథక సంచాలకులు ఎం.గణపతిరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ బూస్టర్ డోస్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వేసుకోవాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): కోవిడ్ బూస్టర్ డోస్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వేసుకోవాలని జిల్లా ఆరోగ్య వైద్య అధికారి బి. జగన్నాథరావు అన్నారు. ఆయన ఆదేశాలు మేరకు జిల్లా వ్యాప్తంగా కోవిడ్ బూస్టర్ టీకా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరుగుచున్నది. ఈ సందర్భంగా పార్వతీపురం బూరాడ వీధి 18 వ వార్డులో వైద్య సిబ్బంది నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఇంఛార్జి ఇమ్యు నై జేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహన్ పర్యవేక్షణ చేయడమైనది. 18 సం నిండిన ఆ పరిధిలో వుండే అర్హులకు వ్యాక్సిన్ వేయడమైనది. తదుపరి మున్సిపల్ చైర్ పర్సన్ బోను.గౌరీశ్వరి ఆధ్వర్యంలో స్థానికులకు బూస్టర్ టీకా పై అవగాహన కల్పించడం జరిగింది. చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ ఈ అవకాశాన్నీ అర్హులందరూ త్వరితగతిన వినియోగించు కోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ వైసర్ పుష్ప వైద్య సిబ్బంది , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు-2022కు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోందని జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు తెలిపారు. ఈ మేరకు శని వారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్స్-2022 సంబంధించి ప్రభుత్వ, జిల్లాపరిషత్, ఎయిడెడ్ తదితర అన్ని యాజమాన్యాల క్రింద పనిచేస్తున్న అర్హత కలిగిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు 10 సంవత్సరాల సర్వీసు ఉండాలని చెప్పారు. గతంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ పొందిన ఉపాధ్యాయులు కూడా దరఖాస్తు చేయవచ్చని తెలిపారు. గతంలో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ కు దరఖాస్తు చేసిన ఉపాధ్యాయులు అర్హులు కాదని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి క్రమశిక్షణా చర్యలు ఉండరాదని ఆయన తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మండల విద్యాశాఖాధికారి, ఉప విద్యాశాఖాధికారి ద్వారా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్స్-2022కు 30వ తేదీ లోగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. గురు పూజోత్సవం సందర్భంగా అవార్డులు ప్రధానం జరుగుతుందని అన్నారు.

## రక్తదాతలకు ఆహ్వానం

జనసేన పార్టీ రక్తనిధి ఇన్ఛార్జ్ గంగిరెడ్ల జగదీష్



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ వ్యవస్థాపకులు,జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 28వ తేదీన ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకి ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ లో ఉన్న ఆర్కే జూనియర్ కళాశాలలో జనసేన పార్టీ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తోందని జనసేన పార్టీ పార్వతీపురం రక్తనిధి ఇన్చార్జ్ గంగిరెడ్ల జగదీష్ అన్నారు. పార్వతీపురం పట్టణం పరిసర ప్రాంతాల్లో గత కొన్నేళ్లుగా ఎవరికి, ఎప్పుడు, ఏ గ్రూపు రక్తం అవసరం వచ్చినా జనసైనికులు వెళ్లి రక్తం ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం జనసేనాని పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికంగా జన సైనికులు, వీరమహిళలు పాల్గొని రక్తం దానం చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇతరత్రా యూనియన్స్ కి చెందిన రక్త దాతలు కూడా స్వచ్ఛందముగా ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం తలసీమియా, ప్రసవాలు, రోడ్డు ప్రమాదాలు తదితర అవసరాలకు రక్తం అధికంగా అవసరమవుతుందన్నారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ తరపున రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కాబట్టి రక్త దాతలు ఈ కార్యక్రమంలో అధికంగా పాల్గొని రక్తాన్ని దానం చేయాలని కోరారు.

## సిపిఎస్ విధానం రద్దు చేయవలసిందే !



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): సిపిఎస్ విధానం రద్దు చేయాల్సిందేనని పార్వతీపురం మన్యం జిల్లా పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి కా గానా విజయ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మాట తప్పను- మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి వారం రోజుల్లోనే సిపిఎస్ విధానం రద్దు చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి మూడు సంవత్సరాల ఆరు నెలలు దాటినప్పటి కూడా ఎంత వరకు రద్దు చేయకపోవడం విచారకరమన్నారు. వారంరోజుల్లో రద్దు చేయకపోగా మంత్రుల కమిటీలతో కాలయాపన చేసి నూతనంగా జిపిఎస్ అంటూ కొత్తగా మరో విధానం తీసుకురావడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిర్ణయం ఒకటేనని సిపిఎస్ రద్దు మినహా ఏ ప్రతిపాదన అంగీకరించే ప్రసక్తే లేదని పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి అమరాపు సూర్యనారాయణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సెప్టెంబర్ 1న జరగనున్న ముఖ్యమంత్రి కార్యాలయ ముట్టడి అడ్డుకోవడం ఏమిటని ఇదేనా ప్రజాస్వామ్యం అని రాష్ట్ర కౌన్సిలర్ గొట్టపు ప్రభాకర్ రావు అన్నారు. నోటీసులతో బైండోవర్ లతో ఉద్యమాన్ని అనచ వేయలేదని అనిచె కొద్ది ఉద్యోగ ఉపాధ్యాయుల లో వ్యతిరేకత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొత్స రవికుమార్, ద్వారపురెడ్డి లక్ష్మణ్ నాయుడు, మరపు రామారావు నాయుడు, రామినాయుడు, చింతాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ బీజేపీ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలి




పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): గుజరాత్ బి జె పి ప్రభుత్వం పై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘం నాయకురాలు వి. ఇందిర పిలుపునిచ్చారు.ఐద్వ పార్వతిపురం మన్యం జిల్లాలో బెలగాం సెంటర్లో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన, ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి మాట్లాడుతూ 2002లో గుజరాత్ లో జరిగిన మారణఖాండలో బిల్కిస్ భాను ఆయన కుటుంబ సభ్యుల్ని హత్య చేసి, మహిళలపై అత్యాచారం చేసిన దోషులను కోర్టు శిక్షిస్తే,బిజెపి గుజరాత్ ప్రభుత్వం వారిని విడుదల చేయడాన్ని ఘాటుగా సిగ్గు సేటు అని విమర్శించారు.ఆ దోషులను తిరిగి జైలుకు పంపాలని, గుజరాత్ ప్రభుత్వం పై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.అలాగే 2002లో నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లిం మైనార్టీలపై మారణకాండ చేసి 2000 మందినీ బలి తీసుకున్న సంగతి ఇంకా సమాజం మర్చిపోకముందే అదే మారనఖండలో సర్వం కోల్పోయి ప్రాణాలను అరచేతిలో పట్టుకొని ఒంటరిగా పోరాటం చేసి దోషులను శిక్షపడేలా చేసింది. ఇప్పుడైనా ప్రశాంత జీవితాన్ని గడుపుదామనే సందర్భంలో బిజెపి ప్రభుత్వం చట్టాలన్నీ పక్కనపెట్టి సభ్య సమాజం ఏమనుకుంటుందో మర్చిపోయి మానవత్వం అనే ఆలోచన దరిదాపుల్లో లేకుండా ఈ ప్రపంచంలో అలాంటి దుర్ఘటన ఎవరు చేయలేని పద్ధతిలో అత్యాచార%శి% హత్యలు చేసిన వారికి నిస్సుకుగా జైలు నుంచి శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలను విడుదల చేయడాన్ని ఆమె ఖండించారు,వాళ్లేదో స్వతంత్ర సమరయోధులు అయినట్టు, అలాంటి దుర్మార్గానికి పాల్పడిన వారిని పూలమాలలు వేసి స్వాగతం పలకడాన్ని ఈ సమాజం సిగ్గుతో తలవంచుకుంటుందని అన్నారు, శ్రామిక మహిళ జిల్లా నాయకులు వి.ఇందిర మాట్లాడుతూ ఇప్పటిదాకా ప్రపంచంలో ఇలా విడుదలైన ఘటన మోడీ హయాంలోనే జరిగిందని వారు విమర్శించారు ప్రధాని నరేంద్ర మోడీ భేటీ బచావో బేటి పడావో అనే నినాదం తీసుకున్నప్పుడు ఈ దేశంలో చాలామంది బాలికలపై అత్యాచారాలు హత్యలు జరిగాయని అప్పుడు కూడా నరేంద్ర మోడీ నోటి నుండిఒక్క పదము కూడా జారి పడలేదని అలాగే 72 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో అమృతం ఎర్రకోటపై 140 కోట్ల మంది సాక్షిగా మనసులో గాని భావాల్లో గాని స్త్రీని కించపరచకూడదనీ ప్రధాని నరేంద్ర మోడీ 24 గంటలు గడవకముందే, అదే మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విడుదల చేస్తే నరేంద్ర మోడీ ఎందుకు మౌనంగా ఉన్నాడో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. విడుదల చేసిన 11 మంది ఖైదీలను తిరిగి జైలుకు పంపాలని, అలా చేయకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు,జి.తులసి, మంగమ్మ, జయ, పావని, లక్ష్మి ప్రమీల తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా కుప్పా నాయుడు వర్ధంతి వేడుకలు



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పేద ప్రజలు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కుప్పా నాయుడు 10 వ వర్ధంతి ఘనంగా వేడుకలు ఘనంగా నిర్వహించామని సీపీఎం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మూడడ్ల కృష్ణమూర్తి,సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం లొ సుందరయ్య భవనంలొ శనివారం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఆర్ కుప్పా నాయుడుపది వ వర్ధంతి సభ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ సభను ఉద్దేశించి సీపీయం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మూడడ్ల కృష్ణమూర్తి సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ కామ్రేడ్ డాక్టర్ ఆర్ కుప్పా నాయుడు చిత్తూరు జిల్లాలో జన్మించిన పి హెచ్ డి పూర్తి చేసి వేలాది రూపాయలు జీతాన్ని వదులుకొని దళితులు,గిరిజనులు అటు వ్యవసాయ కూలీలు కార్మికులు సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి పేదల కోసం కృషి చేసిన మహనీయుడని ఇయన మరణం వ్యవసాయ కార్మిక సంఘానికి సిపిఎం పార్టీకి తీవ్ర నష్టదాయకమని అన్నారు. కుప్పా నాయుడు ఆశయాలను సాధించే దిశగా ఆయన యొక్క అడుగు జాడల్లో యువతీ యువకులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే ఉమ్మడి విజయనగరం జిల్లా లొ గజపతినగరంలో గల పురిటిపెంట గ్రామానికి వచ్చి వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించడంలో కీలకపాత్ర వహించారనిఅటు రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ కార్మికుల సమస్యలు పై నిరంతరం పోరాడి రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు పొందిన వ్యక్తిని తమ కుటుంబాన్ని కూడా వదులుకొని పెళ్లి కూడా చేసుకోకుండా కమ్యూనిస్టు పార్టీలో కీలకపాత్ర

పోషించారని తాను ఉన్నంతకాలం నీతి నిజాయితీగా త్యాగం చేస్తూ పనిచేసి మరణించిన వ్యక్తిని కావున ఈయన యొక్క స్ఫూర్తితో రాబోయే రోజుల్లో అటు వ్యవసాయ కూలీల సమస్యల పైన దళితులు సమస్యలపైనా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆ దిశగా యువతీ యువకులు ముందుకు రావాలని ఆయన యొక్క పోరాట స్ఫూర్తితో అందరమూ ముందుకు నడవాలని కోరుతూ ఆయన యొక్క పది వ వర్ధంతి సభ పార్వతీపురంలో సుందరయ్య భవనంలో జరుపుకోవడం జరిగిందని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.మన్మథరావు వాకాడ ఇందిరా,తిరపతిరావు, అవినాష్, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేంకటరమణ,కొల్లి సాంబమూర్తి, ఆర్ లక్ష్మునాయుడు, బి.దాస్ గొర్లె వేంకటరమణ మర్రి శ్రీను, ఎన్వై నాయుడు, శ్రీదేవి,రామస్వామి పాల్గొన్నారు.

## విశ్వంలోని సుదూర ప్రాంతంలో భూమిని పోలిన కొత్త గ్రహాన్ని గుర్తింపు



న్యూఢిల్లీ: అంతరిక్షంలో వింతలూ, విశేషాలెన్నో.. మన కంటికి కనిపించని అద్భుతాలెన్నో.. వీటిని శోధించేందుకు శాస్త్రవేత్తలు పట్టువదలని విక్రమార్కుల్లా శ్రమిస్తూనే ఉంటారు. తాజాగా, యూనివర్సిటీ ఆఫ్ మాంట్రియల్‌కు చెందిన ఖగోళ శాస్త్రవేత్తలు విశ్వంలోని సుదూర ప్రాంతంలో భూమిని పోలిన కొత్త గ్రహాన్ని గుర్తించారు. ఇది భూమి నుంచి వంద కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. భూమికంటే సుమారు 70శాతం పెద్దది. దీనికి 'టాయ్-1452బీ' అని నామకరణం చేశారు.పరిశోధనకు నేతృత్వం వహించిన చార్లెస్ కాడియక్స్ ప్రకారం..ఈ కొత్త గ్రహంపై సంవత్సరం అంటే 11 రోజులే. ఇది రెండు నక్షత్రాల చుట్టూ తిరుగుతున్నది. ఇది భూమి కంటే ఐదు రెట్లు బరువైనది. ఈ గ్రహంలో ఎక్కడ చూసినా దట్టంగా నీళ్లున్నాయి. గ్రహం మొత్తం బరువులో 30 శాతం వరకు మహా సముద్రమే ఉంది. అందుకే దీన్ని 'సముద్ర గ్రహం'గా పిలువొచ్చని కాడియక్స్ పేర్కొన్నారు. ఈ గ్రహానికి తన నక్షత్రం నుంచి కాంతి అందుతుంది. ఇది తన రెండో నక్షత్రం చుట్టూ తిరిగేందుకు దాదాపు 1,400 ఏండ్లు పడుతుంది. కాగా, ఈ గ్రహంపై జీవం ఉందా? లేదా? అనేది పరిశోధకులు అంచనాకు రాలేకపోయారు. దీనిపై ఇంకా విస్తృత పరిశోధన చేయాల్సి ఉందని కాడియక్స్ తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్ టాప్స్

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): వివిధ కోర్సులు చదువుతున్న అర్హులైన దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్ టాప్స ఉచితముగా మంజూరు చేయడం జరుగుతుందని విభిన్న ప్రతిభావంతుల శాఖ ఇన్ ఛార్జ్ సహాయ సంచాలకులు ఎం. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో శారీరక, బధిర, అంధ విధ్యార్థులకు వారి విద్యాభివృద్ధి నిమిత్తం అందజేయటం జరుగుతుందని ఆయన అన్నారు. ఏదైనా ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ ఆపై చదువులు చదివే అర్హులైన దివ్యాంగులకు లాప్ టాప్ లు ఇవ్వటం జరుగుతుందని ఆయన చెప్పారు. విద్యార్థులు సంబంధిత దృవ పత్రాలతో ఆన్ లైన్ లో "apdascac.ap.gov.in" వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. సదరం (వైద్య దృవ పత్రము 40 శాతము ఆపై బడి ఉండవలెను), ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, నివాస ధ్రువీకరణ (నేటివిటీ) పత్రం, కళాశాల ప్రిన్సిపాల్ నుండి బోనఫైడ్ సర్టిఫికేట్ తీసుకొని అప్ లోడ్ చేయాలని సూచించారు. అప్ లోడ్ చేసిన తదుపరి ఆన్ లైన్ రశీదుతో పాటు ఆన్ లైన్ లో చేసిన ధరఖాస్తు ప్రింట్ లు జత చేసి విభిన్న ప్రతిభావంతులు కార్యాలయానికి అందజేయాలని ఆయన వివరించారు. జిల్లాలో అర్హులైన శారీరక, బధిర, అంధ, విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పూర్తి వివరాలకు సహాయ సంచాలకుల కార్యాలయము పోన్ నెం. 9441416375 కు సంప్రదించాలని చెప్పారు.

## టిడ్కో లే ఔట్ ల వద్ద మిలీనియం ప్లాంటేషన్



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): టిడ్కో లే అవుట్ల వద్ద మిలీనియం ప్లాంటేషన్ మొక్కలు ను నాటుతున్నట్లు టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. భాగంగా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో నిర్మిస్తున్న టిడ్కో గృహసముదాయాల వద్ద బయో ఫెన్సింగ్ ఏర్పాటులో పలు కార్పొరేట్ సంస్థలు ముందుకు వస్తున్నాయి . మధురవాడ సుద్దగెడ్డ ప్రాంతం లో సి ఎం ఆర్ గ్రూప్ రాష్ట్రంలో అతిపెద్ద టెక్స్టైల్ కార్పొరేట్ సంస్థ ఆ ప్రాంతంలో మొక్కలను స్పాన్సర్ చెయ్యగా లబ్ధిదారులు తో టిడ్కో అధికారులు సిబ్బంది విశాఖ నగరపాలక సంస్థ అధికారులు తో ప్లాంటేషన్ కారక్రమం ఉత్సాహంగా పూర్తి చెయ్యడం జరిగింది.మిలీనియం ప్లాంటేషన్ కారక్రమం లో నిన్న శ్రీకాకుళం నేడు విశాఖపట్నం కార్యక్రమాలు విజయవంతం చేసిన సిబ్బందికి మొక్కలు అందిస్తున్న వివిధ సంస్థలు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను .పై కార్యక్రమం లో జోనల్ కమీషనర్ శ్రీ రాము సూపెరింటెండింగ్ ఇంజనీర్ మూర్తి కన్స్ట్రక్షన్ ఏజెన్సీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు హాజరయ్యారు.

## ఉద్యోగులు.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు




విజయగనరం: ప్రభుత్వ ఉద్యోగులు.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారథుల్లాంటి వారని, వారి సేవలు ఎనలేనవని జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కొనియాడారు. అహర్నిశలూ శ్రమిస్తూ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉంటారని కితాబిచ్చారు. ముఖ్యంగా జిల్లాలో పని చేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులు ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ మెరుగైన సేవలందిస్తున్నారని ప్రశంసల జల్లు కురిపించారు. ఇటీవల పదోన్నతులు పొందిన ఎంపీడీవోలకు జడ్పీ సమావేశ మందరింలో జడ్పీ ఛైర్మన్ చేతుల మీదుగా శనివారం సత్కార కార్యక్రమం జరిగింది.

జిల్లాలో ఇప్పటి వరకు సేవలందించి ప్రస్తుతం ఇతర జిల్లాలకు పదోన్నతులపై వెళ్లిన రామచంద్రరావు, సత్యానారాయణ, చంద్రమ్మ కిరణ్ కుమార్లను ఇక్కడే పదోన్నతులు పొంది సేవలందిస్తున్న రాజ్ కుమార్, లక్ష్మణరావు, సుధాకర్, నిర్మలాదేవి, ఇందిరా రమణ, శారదా దేవిలను జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుతో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి సత్కరించారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ప్రజాప్రతినిధులతో పాటు భాగస్వామ్యం అవుతూ ప్రజలకు మెరుగైన సేవలందించటంలో ఉద్యోగులు కీలకపాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. ప్రధానంగా ఎంపీడీవో స్థాయిలో ఉండేవారు అన్ని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రశంసనీయమైన సేవలందిస్తారని కితాబిచ్చారు. పదోన్నతులు పొందిన వారిని ఇలా సత్కరించుకోవటం మంచి సంప్రదాయానికి నిదర్శనమన్నారు. జిల్లాలో పని చేస్తున్న అధికారులు సమష్టి కృషితో పని చేస్తున్నారని.. దానికి గాను పలు అంశాల్లో జిల్లా మెరుగైన ఫలితాలు సాధిస్తోందని హర్షం వ్యక్తం చేశారు.

**ఎంపీడీవోలు అసలైన సమన్వయకర్తలు : ఎమ్మెల్సీ రఘురాజు**

క్షేత్ర స్థాయిలో జరిగే ప్రతి పరిపాలనాపరమైన అంశంలోనూ ఎంపీడీవోలు పాత్ర ఉంటుందని, ప్రభుత్వం అందించే పథకాలను, సేవలను ప్రజలకు దరిచేర్చే అసలైన సమన్వయకర్తలు ఎంపీడీవోలేనని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కితాబిచ్చారు. తను జడ్పీటీసీగా ఉన్నప్పటి నుంచి ఎంపీడీవోలతో మంచి సంబంధాలు ఉన్నాయని.. వారి నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని రఘురాజు తన అనుభవాలను పంచుకున్నారు. ప్రస్తుతం సచివాలయ వ్యవస్థను ప్రజలకు అనుసంధానం చేయటంలో.. సేవలందించటంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు.

**ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం... జడ్పీ ఛైర్మన్‌కు సన్మానం**

పదోన్నతులు పొందిన ఎంపీడీవోలు, ప్రస్తుత ఎంపీడీవోలు జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఇదే క్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావును గజమాలతో వేసి, దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమం లో జడ్పీ సీఈవో అశోక్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడు బాబు, జిల్లాలో పని చేస్తున్న వివిధ మండలాల ఎంపీడీవోలు, జడ్పీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'సాల్వ్ ఫర్ టుమారో' పోటీ 50 బృందాలతో ఆరంభించిన శామ్ సంగ్ ఇండియా

**భారతదేశం, (విశాఖ సమాచారమ్):** శామ్ సంగ్ ఇండియా తమ Gen-Z విద్యా మరియు నవ్యతల పోటీ 'సాల్వ్ ఫర్ టుమారో' కోసం నేడు ప్రముఖ 50 జట్లను ప్రకటించింది. భారతదేశంలో మొదటిసారిగా నిర్వహించబడుతున్న ఈ యువత పోటీలో దేశవ్యాప్తంగా ఉన్న యువత ప్రతిస్పందించారు మరియు చదువు, పర్యావరణం, ఆరోగ్య సంరక్షణ మరియు వ్యవసాయంలో భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను నిర్వహించడంలో సహాయపడటానికి ఆలోచనలను సమర్పించారు.

పోటీ చివరిలో, ముగ్గురు జాతీయ స్థాయికి చెందిన విజేతలు ఐఎన్ఆర్ 1 కోటి రూపాయల మెగా సహాయం మరియు ఐఐటీ ఢిల్లీకి చెందిన నిపుణుల సలహా ద్వారా తదుపరి స్థాయికి తమ ఆలోచనలు తీసుకువెళ్లడానికి ఆరు నెలలు సలహా పొందే అవకాశం అందుకుంటారు.

ప్రసిద్ధి చెందిన 50 జట్లలో, 62% మంది ఆరోగ్య సంరక్షణ సమస్యలను పరిష్కరించడాన్ని కోరుకున్నారు, 22% మంది పర్యావర్ణంలో ఉన్న సవాళ్లు నిర్వహించడం, 10% మంది వ్యవసాయంలో ఉన్న సమస్యలు పై దృష్టి కేంద్రీకరించగా, 6% మంది చదువులో ఉండే సమస్యలను పరిష్కరించాలని కోరుకున్నారు.

16-22 సంవత్సరాల వయస్సు గల ఎంపిక చేయబడిన 50 బృందాలు, ఇప్పుడు 'సాల్వ్ ఫర్ టుమారో' యొక్క తదుపరి దశకు చేరుకున్నారు. వారు అక్కడ తమ ఆలోచనలను మరింత అభివృద్ధి చేస్తారు. శామ్ సంగ్ విజ్ఞాన భాగస్వామి ఐఐటీ ఢిల్లీలో ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్ ఫర్ (ఎఫ్ఐటీటీ) యొక్క సహాయం మరియు నైపుణ్యంతో, 50 జట్లు తమ ఆలోచనలను పెంచుకుంటాయి.

మెరుగైన రేపటి కోసం సలహా, సహాయాలు, కలను అందించడం ద్వారా భవిష్య నవీన వైతాళికుల ప్రయాణానికి ద సాల్వ్ ఫర్ టుమారో కార్యక్రమం మద్దతు ఇస్తుంది. మేము అందుకున్న 18,000 ప్లస్ రిజిస్ట్రేషన్స్ గురించి మేము ఎంతో ఉత్సాహంగా ఉన్నాము.

## వాహన పన్ను బకాయి వెంటనే చెల్లించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వాహన పన్ను బకాయి ఉన్నట్లయితే వెంటనే ఆన్లైన్ ద్వారా పన్ను చెల్లించాలని జిల్లా రవాణా అధికారి ఎమ్ వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కేసుల ద్వారా పన్ను చెల్లించాల్సి వస్తే 200% అపరాధ రుసుంతో చెల్లించాల్సి ఉంటుందన్నారు. వాహన పన్ను బకాయి ఉన్న వారికి నోటీసులను ఇవ్వడం, మెసేజ్ ల ద్వారా సమాచారం తెలియజేస్తున్నామని, ఎం.వి. ఇన్స్పెక్టర్ ల ద్వారా తనిఖీల స్పెషల్ డ్రైవ్స్ చేస్తున్నామని, ఈ నెలలో 970 కేసుల ద్వారా రూ.68 లక్షల బకాయిలు వసూలు చేశామన్నారు. జిల్లాలో 8520 వాహనాలు పన్ను బకాయి ఉన్నట్టు గుర్తించడం జరిగిందని, సుమారు రూ.10 కోట్ల బకాయి ఉన్నందున పన్ను చెల్లించనివారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కనుక తనిఖీ చేయకముందే బకాయి వున్న పన్ను చెల్లించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

కొంత మంది వాహన యజమానులు వాహనాలను స్క్రాప్ చేసినట్టు తెలియజేస్తున్నారని, కానీ వారు పన్ను బకాయిలు చెల్లించి, ఆన్లైన్ ద్వారా వాహన రిజిస్ట్రేషన్ రద్దు పరచుకోవాల్సి వుంటుందన్నారు. వాహనాలను తుక్కు కింద అమ్మాలన్నా, పాత సామాను కింద అమ్మాలన్నా ముందుగా వాహన రిజిస్ట్రేషన్ ను ఆర్.టి.ఓ. కార్యాలయంలో రద్దు పరచుకోవాలని కోరారు.

## ఈఓడిబి పర్యవేక్షణకు నోడల్ అధికారుల నియామకం



**విజయనగరం:** పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకునే వారికి సహకరించడానికి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిసినెస్ క్రింద సింగల్ డెస్క్ పోర్టల్ ను పర్యేక్షించడానికి ప్రతి లైన్ డిపార్ట్మెంట్ నుండి ఒక అధికారిని నోడల్ ఆఫీసర్ గా నామినెట్ చేయాలని సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే మన జిల్లా ఈఓడిబి లో మొదటి రాంక్ లో ఉందని, ఈ రాంక్ ను కొనసాగించే చర్యల్లో భాగంగా నోడల్ అధికారులను వెంటనే నియమించాలని అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో

జిల్లా పరిశ్రమల ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జె.సి మాట్లాడుతూ పరిశ్రమ ల ఏర్పాటు కోసం గుర్తించిన భూములను క్షున్నంగా తనిఖీ చేసి వచ్చే సమావేశం లోగా నివేదిక ఇవ్వాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ యతిరాజు కు సూచించారు. భోగాపురం లో అపెక్స్ హెచరీస్ వారు యూనిట్ స్థాపనకు దరఖాస్తు చేసుకున్నారని, ఆ సర్వే నెంబర్ లో ఉన్న భూములను తఃసిల్దార్ తో కలసి తనిఖీ చేసి నో. అబ్జెక్షన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని మత్స్య శాఖ డిడి నిర్మలా కుమారి కి సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా ఉద్యాన పంటలకు, యూనిట్ల స్థాపనకు ప్రోత్సహించాలని, అదే విధంగా మార్కెటింగ్ సౌకర్యాల కల్పన పై దృష్టి పెట్టాలని ఉద్యాన , మార్కెటింగ్ శాఖల అధికారులకు ఆదేశించారు. గత సమావేశం నుండి ఈ సమావేశం వరకు నెల రోజుల వ్యవధిలో జిల్లాలో పరిశ్రమల స్థాపన కు 32 దరఖాస్తులు అందాయని, 15 దరఖాస్తు లకు అనుమతులు ఇవ్వడం జరిగిందని పరిశ్రమల జనరల్ మనేజర్ పాపారావు తెలిపారు. కాలుష్య నియంత్రణ శాఖ వద్ద 16, గ్రౌండ్ వాటర్ వద్ద 1 దరఖాస్తు పెండింగ్ ఉన్నట్లు వివరించారు. టైం లైన్ లోపల అవసరమైన అనుమతులను మంజూరు చేయాలని జె.సి సూచించారు.

ఈ సమావేశంలో లైన్ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీని బలోపేతం చెయ్యండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అన్ని మండలాల్లో బూత్ కమిటీలు ,శక్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాబోయే ఎన్నికల్లో బీజేపీ ని బలమైన శక్తి గా ఎదగడానికి ప్రతీ కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారి కార్యకర్తలు కు పిలుపునిచ్చారు, కోయ్యూరు బిజెపి మండలం ముక్య నాయకులతో ఆమె సమావేశం అయ్యారు ఈ సమావేశం కెడిపేట గార్డెన్ లో మండల అధ్యక్షులు మొనుకుర్తి అప్పలరాజు గారు ఆధ్వర్యంలో జరిగింది,, ముఖ్య అతిథి అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు గారు పాల్గొని రాబోయే రోజుల్లో పార్టీ యొఖ కార్యక్రమంలో కోసం దిశా నిర్దేసన తెలిజేస్తూ, పార్టి యొఖ సంసద్ధగత కమిటీలు పున పరిశీలన చేసి రేపు 28-8-2022 న మంకీబాత్ (ప్రదాని మనసులో మాట)కార్యక్రమం శక్తికేంద్ర ఆధారంగా కార్యక్రమం జరిగేవిధంగా ప్రతి కార్యకర్త తెలజయాలి... అలాగే సెప్టెంబర్17 వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా భారీఎత్తున సేవ కార్యక్రమం లు జరగాలి మరియు సెప్టెంబర్25 న పండిట్ దినందయల్ ఉఫాదయ్యా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మట్టం శాంతకుమారి, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, పాడేరు అసెంబ్లీ విస్తరక్ అన్నంత మొహంతి ,జిల్లా నాయకులు చెందరావు ,అర్మిల రాజు పాల్గొన్నారు,

## డోకులూరు లో ప్రతి గడప గడపకు కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గంలో ఏ గడపను తట్టినా ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి అపూర్వ ఆదరణ లభిస్తోందని, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని పాడేరు శాసన సభ్యులు శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రభుత్వం పనితీరును నేరుగా తెలుసుకునేందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు వినూత్నంగా ఆలోచించి ప్రారంభించిన లిగడప గడపకూ మనప్రభుత్వంలి కార్యక్రమంపై అంతటా సానుకూలంగా ఫలితాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఓ వేదిక అని భాగ్యలక్ష్మి తెలిపారు. పాడేరు మండలం డోకులూరు గ్రామ సచివాలయం పరిధిలో బర్సింగి పంచాయతీ బర్సింగి, గడ్డివలస గ్రామాల్లో శనివారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యులు శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ రెండు గ్రామాల్లో మొత్తం 121 గడపలను సందర్శించారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం పనితీరుపై ఆరా తీశారు. అవ్వాతాతలు వద్ద ఎక్కువ సమయం గడిపారు. భాగ్యలక్ష్మి సందర్శించి ప్రతి గడపలోనూ విశేషమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నకుమారి, వైస్ ఎంపీపీ కుంతురు కనకాలమ్మ, వైయస్ ఆర్సీపీ మండలాధ్యక్షులు సీదేరి రాంబాబు, మాజీ ఎంపీపీలు సోనారి రమణమూర్తి, సీదేరి మంగళన్నదొర, కించూరు సర్పంచ్ రాంబాబు, సగిసిపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, లగిసపల్లి ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు, డోకులూరు ఎంపీటీసీ చిట్టిబాబు, మాజీ సర్పంచ్లు కుతంగ సూరిబాబు, కుంతు బొంజుబాబు, వైయస్ ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాయం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ కన్స్యూమర్ రైట్స్ బాధితునికి విజయం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ కన్స్యూమర్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ పెంటకోట వెంకట నాగేశ్వరరావు వినియోగదారుడు విజయం విశాఖ కన్స్యూమర్ రైట్స్ ఆధ్వర్యంలో వినియోగదారుడికి అరుదైన విజయం లభించింది అని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా టెక్నికల్ ప్రాబ్లం వల్ల మోటార్ సైకిల్ షోరూం లో ఇస్తే షోరూమ్ ఎటువంటి రిపేర్లు చేయలేదు దాని నిమిత్తం వినియోగదారుడు విశాఖ కన్స్యూమర్ రైట్స్ ని ఆశ్రయించగా విశాఖ కన్స్యూమర్ రేట్ అసోసియేషన్ సదరు కేసుని చాలెంజ్ గా తీసుకొని కన్స్యూమర్ ఫారం టు లో కేసు ఫైల్ చేయడం జరిగింది అని చెప్పారు. ఆ కేసు వినియోగదారుడికి లక్ష రూపాయలు కంపెన్సేషన్ మరియు బైక్ రీప్లేస్మెంట్ చేయాలని విశాఖ కన్స్యూమర్ ఫారం టు అరుదైన తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ లబ్దిదారులు కన్స్యూమర్ రైట్స్ పై అవగాహన చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మహేంద్ర అండ్ మహేంద్ర అనే సంస్థ దగ్గర లబ్ధిదారుడు వాహనం కొనుగోలు చేయడం జరిగింది. వారంటీ ఉండగానే అతికొద్ది రోజుల్లోనే రిపేర్ కావడంతో సదరు లబ్దిదారుడు ఆయన కొనుగోలు చేసిన సముదాయానికి వెళ్లి అడుగుగా ఆయనకు సరైన సమాధానం రాకపోవడంతో మా వద్దకి రావడంతో మహేంద్ర గ్యాస్ట్రో బైక్ రీప్లేస్మెంట్ కొరకు సీసీ నెంబర్ 290/2019 రామకృష్ణ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ పై కేసు నమోదు చేయటం జరిగింది. సదరు కేసులో వినియోగదారుల చీఫ్ లీగల్ ఆఫీసర్ కింతలా విజయ్ శంకర్ మరియు ప్రముఖ న్యాయవాది పెంటకోట వెంకట నాగేశ్వరరావు లు , కేసు పై పూర్తి స్థాయిలో న్యాయప న్యాయాలు వాదించి న్యాయం చేకూర్చారు. లబ్ధిదారుడికి బండి రీప్లేస్మెంట్ తో పాటు లక్ష రూపాయల ఫైన్ రుసుముగా లబ్ధిదారుడికి అందజేసినట్లు చెప్పారు.

## దేశానికే వన్నెతెచ్చిన ఆదర్శమూర్తి మథర్ తెరీసా



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** సేవా కార్యక్రమంలో తనకంటూ ప్రత్యేకమైన ఒడవడికను అవలంభించి విశిష్ట సేవలందించిన గొప్ప ఆదర్శమూర్తి మథర్ తెరీసా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. మథర్ తెరీసా 112వ జయంతి సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భీమిలి బీచ్ లో ఉన్న మథర్ తెరీసా నిలువెత్తు విగ్రహానికి 3వ డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర కుమార్ సంయుక్తంగా పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ మథర్ తెరీసా అల్బెనియా దేశంలో 1910 ఆగస్టు 26వ తారీకున జన్మించారని అన్నారు. అగ్నస్ గోక్షా భుజక్షువుగా నామకరణం చేసుకొని అప్పటి పరిస్థితులకనుగుణంగా భారతదేశ పౌరసత్వం పొంది దేశంలో స్థిరపడ్డారని అన్నారు. కలకత్తా లో 1950వ సంవత్సరం లో మిషనరీస్ ఆప్ చారిటీ అనే సంస్థను స్థాపించి ఎన్నో రకాలుగా ఈ దేశానికి సేవలందించారని గంటా నూకరాజు అన్నారు. ప్రత్యేకంగా మురికివాడలను దత్తత తీసుకొని కుష్ఠు రోగుల భాగుకోసం అనేక రకాలుగా సేవలందించారని అన్నారు. మథర్ తెరీసా చేసిన సేవలకు గాను దేశ అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయని అన్నారు. అందులో భారతరత్న, నోబెల్ శాంతి బహుమతి, ఆర్డర్ ఆఫ్ ద స్మైల్ ఇంకా మరెన్నో పొందారని అన్నారు. ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్ మాట్లాడుతూ మథర్ తెరీసా తన జీవితాన్ని అంతటిని మానవసేవకే అంకితం చేసిన గొప్ప త్యాగమూర్తి అని అన్నారు. నేడు ప్రతీ ఒక్కరూ మథర్ తెరీసా జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మెలగాలని భావిభారత పౌరులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కె. ఎస్. ఆర్. కృష్ణారావు, కాసరపు ఎల్లజీ, వాడమొదలు సత్యారావు, గండిబోయిన పోలిరాజు, యానాపు శ్రీను, కొక్కిరి అప్పన్న, సంకురుబుక్త జోగారావు, కంచెర్ల కామేష్, వియ్యపు పోతురాజు, పిల్లా తాతారావు, వాడమొదలు రాంబాబు, వాసుపల్లి వంశీ, జంగం లక్ష్మణరావుదాసరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం
### సీఈఓ సత్యనారాయణ

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** సెప్టెంబర్ ఒకటో తేదీన జరగవలసిన విశాఖపట్నం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అనివార్య కారణాల వల్ల ప్రీ ఫోన్ చేసినట్లు జిల్లా పరిషత్ సీఈవో డి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశం ముందస్తుగా ఈనెల 30వ తేదీన ఉదయం పదిన్నర గంటల నుండి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతుందని సీఈఓ వివరించారు. జిల్లా పరిషత్ గౌరవ సభ్యులు, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల జిల్లా అధికారులు ఈ మార్పును గమనించి ఆగస్టు 30 వ తేదీన ఉదయం పదిన్నర గంటలకు విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో హాజరు కావాలని సిఈఓ విజ్ఞప్తి చేసారు.

**దక్షిణ మధ్య రైల్వే**
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

**టెండరు నోటీస్ ఆహ్వానిస్తూ ప్రకటన ఇ-టెండరు నెం.బి/ఎస్జి/పి/2/2022-23 తేది. 25.08.2022 (ireps.gov.in ద్వారా)**

PUB/0750/22

సిగ్నల్ అండ్ టెలికాం (ప్రాజెక్టులు), దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు భారత రాష్ట్రపతి తరపున దిగువ తెలిపిన పనుల కొరకు ఓపెన్ టెండర్/సింగిల్ ప్యాకెట్ సిస్టం ఆఫ్ టెండరింగ్ ద్వారా ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వ.నెం.:-1: టెండరు నెం.: బి/ఎస్జి/పి/2/2022-23 తేది. 25.08.2022 పని వివరణ: దక్షిణ మధ్య రైల్వే యొక్క గుంతకల్ డివిజన్ యందు గుత్తి-పుల్లంపేట సెక్షన్లో 27 స్టేషన్ల వద్ద టెక్నికల్ పాలసీ గైడ్లైన్స్ ప్రకారం అప్గ్రెడేషన్ పనులు. (ఫేస్-4) టెండరు విలువ (రూ.) : 3,46,54,712.62; ధరావత్తు (రూ.) : 3,23,300; పూర్తి చేయు కాలం: 12 నెలలు; టెండరు ఫారం వెల (రూ.): లేదు; ముగింపు తేదీ మరియు సమయం 21.09.2022 @ 15.00 గం.లు

1. బిడ్ డాక్యుమెంట్స్ మరియు ఇతర వివరముల కొరకు వెబ్సైట్ https://ireps.gov.in సందర్శించండి. 2. ధరావత్తు మరియు టెండరు డాక్యుమెంట్ వెల చెల్లింపు నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్ వే సౌకర్యం ఆన్లైన్లో ఐఆర్ఈపీఎస్ లో చూపబడిన విధంగా మాత్రమే చెల్లించవలెను. 3. టెండరుదారులు తమ ఆఫర్లను టెండరు సమర్పణ కాలపరిమితిలోగా ఆన్లైన్ ద్వారా టెండరుతెరచు తేదీకి 15 రోజుల ముందు నుండి ఆన్లైన్లో చెల్లించవచ్చును. 4. టెండరుదారులు టెండరు ప్రారంభం అగుటకు ముందు రోజు వరకు సవరణలు ఏవైనా (ఆన్లైన్ ద్వారా మాత్రమే జారీ చేయబడినవి) తెలుసుకొనుటకు వెబ్సైట్ గమనించవలెను.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్, (ప్రాజెక్ట్స్), విజయవాడ

A1015

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్లోడింగ్ కొరకు వెబ్సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

## లక్ష సిల్వర్ ఓక్ మొక్కలు పెంచండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఐటిడి ఏ పరిధిలోని హెచ్ ఎన్ టి సిలలో లక్ష సిల్వర్ ఓక్ మొక్కలు పెంచాలని ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు . గిరిజన రైతులకు సిల్వర్ ఓక్ మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఉద్యాన వన అధికారులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి , అరకువ్యాలీ మండలం కొత్తవలస హెచ్ ఎన్ టి సిలలో ఔషధ మొక్కలు, ఉద్యాన వన తోటలు, మిరియాల నర్సరీల పెంపకంపై సమీక్షించారు. అద్దె ట్రాక్టర్లు వినియోగించి భూమి దుక్కిపనులు చేయాలన్నారు. నర్సరీలకు అవసరమైన నీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు . పాలీ హౌస్ల నిర్మాణపు ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు . హెచ్ ఎన్ టి సిలకు అవసరమైన మౌలిక సదుపాయాలు , సాంకేతిక ఉపకరణాలు సమీకరణకు తయారు చేసిన కార్య చరణ ప్రణాళికలు పరిశీలించారు . ఈ సమావేశం లో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం . వేంకటేశ్వరరావు , నవన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు , పి.హెచ్.ఓ.ఎన్. శరత్, పిఎఓ కె.ఝాన్సి లక్ష్మి , ఉద్యానవన అధికారి అధికారులు ఎల్ . బెంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాల నివారణకు పటిష్ఠ చర్యలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మాతృ మరణాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు . శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ , ఐసిడిఎస్ అధికారులతో మాతృ మరణాలపై సమీక్షించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు ఐటిడి ఏ పరిధిలోని ఉప్ప , ధారకొండ , గోమంగి , రంప చోడవం ఐటిడిఏ పరిధిలోని గంగవవరం మండలం పిడత మామిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన మాతృ మరణాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు . హై రిస్క్ గర్భతులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రసవ సమయానికి ముందుగానే ఆసుపత్రిలో చేర్పించాలని సూచించారు . గర్భవతుల ఫోను నంబర్లు వైద్య సిబ్బంది వద్ద ఉండాలని అన్నారు . గర్భవతులకు ఫోను చేసి ఆరోగ్య పరిస్థిలు అడిగితెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోఅల్ట్రా సౌండ్ స్కానింగ్ పై ఆరా తీసారు . అశ కార్యకర్తలు , అంగన్వాడీలు , ఐసిడి ఎస్ సూపర్వైజర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు . రక్తహీనత లేకుండా నాణ్యమైన పౌష్టికాహారాన్ని గర్భవతులకు అందించాలన్నారు . ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా . బి . సుజాత , అదనపు జిల్లా వైద్యాధికారి డా . కె.లీలా వైద్యాధికారులు , సిడిపి ఓలు , ప్రసాద్ , సూపర్వైజర్లు , ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారికి బంగారు కాసులు పేరు సమర్పించిన దంపతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయినఅనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారు కి నూట పదహారు గ్రాములు బరువు కలిగిన సుమారు ఆరు లక్షల ఇరువది వేలు రూపాయలు విలువైన బంగారం కాసులపేరును మునగపాక మండలంతోటాడా శిరసపల్లి గ్రామానికి చెందిన.. పి.విజయలక్ష్మి, నాగమహేశ్వరావు దంపతులు బహుకరించారు. అమ్మవారి మొక్కు తీర్చుకున్న దంపతులు ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ కు ఆభరణాన్ని అమ్మవారికి అలంకరించాల్సిందిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో విరాళ దాతలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాళ్లకి ఆలయ అర్చకులు అమ్మవారి ఆశీర్వాదాలు అంద చేశారు

# జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంను సద్వినియోగం చేసుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా అమలు చేస్తున్న జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ప్రయోజనాలన్నీ తెలుసుకొని, ఆ పథకాన్ని లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత కోరారు. మహా విశాఖ నగర పాలక సంస్థ అనకాపల్లి జోన్ 82, 83 వార్డుల పరిధిలోని 1, 5 సచివాలయాల్లో శనివారం జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం (ఓ టి ఎస్ పథకం) లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ధృవ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ కనకమాలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్ లతో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పథకం వలన నివాసానికి పూర్తి హక్కులు వస్తాయన్నారు. దీనిని పూర్తి హక్కులతో అనుభవించడానికి, అమ్ముకోవడానికి, బదిలీ చేసుకోవడానికి కూడా వీలు కలిగించారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ కృషితో త్వరలోనే టిడ్కో అర్హులైన లబ్ధిదారులందరికీ మేలు కలుగుతుందన్నారు. ఎవరూ ఆందోళన చెందకుండా నిజమైన లబ్ధిదారులకు మేలు చేయడానికి ఆయన కృషి చేస్తున్నారన్నారు. ముందుగా 602 మంది లబ్ధిదారులకు గృహాలను కేటాయిస్తూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా చేపట్టనున్నామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు, గృహాలు, స్థలాలను కేటాయించడానికి మంత్రి శ్రీ గుడివాడ అమర్నాథ్ కృషి చేస్తున్నారని అన్నారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నడికెట్టి మధు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలక వాసు, కొన ఉమ, పేలూరి కళ్యాణ్, ఈతలపాక శివ, మేడిశెట్టి గణేష్, ఆకుల సంతోష్, మాధవ, రాజు, సచివాలయ ప్రతినిధులు శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలపై అవగాహన



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గిరిజన రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కలెక్టరేట్ సమావేశ అన్నారు. మందిరంలో వ్యవసాయాధి కారులు, వ్యవసాయానుబంధ రంగాల అధికారులు , నాబార్డ్ , వెలుగు అధికారులతో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీకి అనువైన పంటలు సాగు చేయడానికి వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులు అధిక దిగుబడులు సాధించడానికి క్షేత్రస్థాయిలో రైతులకు కల్పించాలని చెప్పారు. గిరిజన వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని చెప్పారు . రాజ్మా విత్తనాలు సకాలంలో రైతులకు సరఫరా చేయాలన్నారు . పసుపు మద్దతు ధరపై వచ్చే సమావేశంలో స్పష్టత తెలపాలన్నారు . జనన మరణాల ధృవీకరణ పత్రాలు జారీ చేయడానికి నోటరీ లేకుండా తాహశీల్దారులు ధృవపత్రాలు జారీ చేయాలని చెప్పారు . 115 కస్టమ్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు . అవగాహన పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీలో నాణ్యమైన పసుపు ఉత్పత్తి అవుతోందని గిట్టుబాటు ధర , మార్కెట్ సదుపాయాలు కల్పించాలని సూచించారు . రైతులకు పవర్ టిల్లరు టార్పాలిన్లు సరఫా చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్బి ఎసి నంద్ , జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ , నాబార్డు డి డి ఎం . ఎస్ . శ్రీనివాసరావు , వెలుగు ఎపిడి మురళి , వ్యవసాయ సలహా మండలి సభ్యులు , వ్యవసాయ సహాయ సంచాలకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్, ఎంపీ డాక్టర్ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోందనీ. నిర్ణీత సమయానికి పథకాలు చేతికి అందటంతో ప్రజలు ఆనందంగా వ్యక్తం చేస్తున్నారని అనకాపల్లి శాసనసభ్యుడు రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు.పట్టణంలోని శారదానగర్ లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తో పాటు అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బీశెట్టి వెంకట సత్యవతి శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా సాగింది. పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు, మంత్రి అమర్నాథ్ ను కూడా అభినందించారు. శారదానగర్ ఒకటో సచివాలయం పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద ఎత్తున హాజరై అమర్నాథ్ సత్యవతమ్మలకునీరాజనాలు పలికారు. లబ్ధిదారులకు మంజూరైన పథకాలకు సంబంధించిన హక్కు పత్రాలను మంత్రి అమర్నాథ్ వారికి అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యంగా కాలవలు, రోడ్లు సమస్యలు పరిష్కరించాలని స్థానికులు అమర్నాథ్ కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. అలాగే రోడ్ల నిర్మాణానికి అంచనాలు తయారు చేస్తున్నామని చెప్పారు. వార్డుల్లోపేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే శుభ్రం చేయాలని మంత్రి అమర్నాథ్ ఆదేశించారు. పలు ప్రాంతాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు త్వరగా సంబంధిత అధికారులు తక్షణం సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో పలువురు తమ తమ వ్యక్తిగత సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటిపై ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ ,జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బిశెట్టి వరాహ సత్యవతి,అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, అనకాపల్లి మండల కార్యదర్శి బిశెట్టి జగన్, కొత్తూరు సర్పంచ్ సప్పారపు లక్ష్మీ ప్రసన్న- వరహాలు, ఎంపీటీసీ మురుగుతి సంతోషి కుమారి- శ్రీను, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలక రవి ,ఉప సర్పంచ్ అనపర్తి శ్రీనివాసరావు, పేరపు సతీష్, ఎండిఓ చంద్రశేఖర్, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఫలితాలు మెరుగుపడాలి



**విజయనగరం:** జిల్లాలోని సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల్లో పదో తరగతి ఫలితాలు మరింతగా మెరుగుపరచాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున ఆదేశించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, బోధన సిబ్బంది, విద్యార్థులు కలసి ఈ దిశగా మరింత కృషి చేయాలని సూచించారు. పూసపాటిరేగ మండలం కొప్పెర్లలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయాన్ని మంత్రి స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుతో కలసి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. గురుకులంలో కల్పిస్తున్న భోజన సౌకర్యంపై విద్యార్థులను ప్రశ్నించారు. భోజనం బాగుందని పలువురు విద్యార్థులు మంత్రికి వివరించారు. పాఠశాలలో మౌళిక వసతులపై మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల గురించి మంత్రి తెలుసుకున్నారు. ఈ ఏడాది ఫలితాలు తక్కువగా వున్నాయని, ఫలితాలు మెరుగుపరిచేందుకు, విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి గురుకులాల సమన్వయ అధికారిణి చంద్రావతికి సూచించారు. గురుకులాల్లో నాడు- నేడు కింద మౌళిక వసతులను కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. ఇక్కడి విద్యార్థులంతా పేద కుటుంబాల నుంచి వచ్చిన వారేనని, వారంతా చదువుపై దృష్టిసారించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. తాను కూడా పేద కుటుంబం నుంచి వచ్చానని, హాస్టళ్లలో చదివే ఈ స్థాయికి వచ్చానని గుర్తుచేస్తూ కష్టపడి చదివితేనే భవిష్యత్తు వుంటుందన్నారు.

కొప్పెర్ల గురుకులంలో వసతుల కల్పనకోసం చేపట్టిన చర్యలను ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మంత్రికి వివరించారు. రూ.2 కోట్ల సి.ఎస్.ఆర్. నిధులతో కొన్ని భవనాలను నిర్మించామని, మరో రూ.1 కోటి జెడ్పీ నిధులతో మరికొన్ని భవనాలకు ప్రతిపాదించామన్నారు. ఈ పర్యటనలో గురుకులాల జిల్లా సమన్వయ అధికారిణి చంద్రావతి, ఎస్.సి.కార్పొరేషన్ ఇన్ ఛార్జి ఇ.డి. సుదర్శన దొర, తహశీల్దార్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఆర్థిక ప్రగతి పోర్టులతోనే సాధ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగదాంబ జంక్షన్ రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ సమావేశ మందిరంలో " ఓడరేవులు దేశ ం- ఆర్థిక ప్రగతి " అనే అంశంపై రోటరీ అధ్యక్షులు యు.ఎస్.శర్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు, శ్రావణ్ షిప్పింగ్ అధినేత శ్రీ సాంబశివరావు రోటరీ సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చక్కని ప్రణాళికలు రూపొందించి జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు పోర్టుల ద్వారా మెరుగైన రవాణా సౌకర్యాలతో కార్గోలు కంటైనర్ల ద్వారా వ్యాపారం కొనసాగించినట్టయితే భారతదేశ ఆర్థిక ప్రగతి చక్కని రీతిలో సాధ్యపడుతుందన్నారు ప్రస్తుతం పని చేస్తున్న పోర్టులే కాకుండా సాగర తీరాన్ని ఆనుకుని ఉన్న మరికొన్ని రాష్ట్రాలలో నూతనంగా పోర్టులను ఏర్పాటు చేసినట్లయితే భారతదేశ ఆర్థిక ప్రగతి మరింత రెట్టింపు అవుతుందన్నారు పోర్టుల ద్వారా వ్యాపారం నిర్వహించాలి అనుకునేవారు ముందు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు భారతదేశ ఆర్థిక ప్రగతికి దిక్సూచిగా ఉన్న పోర్టులను అభివృద్ధి పథంలో నడిపించవలసిన అవసరం అటు కేంద్రం పైన ఇటు రాష్ట్రం పైన ఉందని పేర్కొన్నారు పోర్టులంటే వ్యాపారం ఒకటే కాదని భారతదేశ ఆర్థిక ప్రగతికి మూలమని తెలుసుకోవాలన్నారు ఆ దిశగా ప్రతి ఒక్కరూ పయనించి భారతదేశ ఆర్థిక ప్రగతికి సహకరించాలని కోరారు భారతదేశ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సమావేశాన్ని ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ సభ్యులను ప్రశంసించారు. సమావేనికి ముందు శ్రీ సాంబశివ రావు రావు గారు బ్లడ్ బ్యాంకు సందర్శించి సంస్థ యొక్క సేవలను కొనియాడారు. ముందుగా సభ్యులు %చీ ా చీ% రాజు ముఖ్య అతిథిని సభకు పరిచయం చేసారు.అనంతరం శ్రీ సాంబశివ రావు గారిని ఘనంగా క్లబ్ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమం లో విశ్వేశ్వర వర్మ ద్వారా రోటరీ ప్రార్థన గావించారు. బ్లడ్ బ్యాంకు రిపోర్ట్ చైర్మన్ జి. ఎస్. రాజు, ఫెల్లోషిప్ గ్రీటింగ్స్ భాస్కర్ రావు గారు సమర్పించారు. రోటరీ న్యూస్ ప్రధానంసలను మురళీధరన్ పిళ్లే వివరించారు.సెక్రటరీ సుధీర్ చౌదరి క్లబ్ రిపోర్ట్ ను సమర్పించారు. ఆధ్యాత్మిక వేత్త రాజశేఖర్ గారిచే వందన సమర్పణ గావించారు. జాతీయ గీతం తో ఈ కార్యక్రమం ముగిసింది.

# ఎం ఎస్ ఎఫ్-4ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ శనివారం ఎంఎస్ఎఫ్-4ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్-4 లో చెత్త తరలించే వాహనల్లు సమయానికి విదులలోనికి వెళ్ళాక పోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సమయానికి విదులలోనికి చెత్త తరలించే ప్రతి వాహనం ఇక్కడ నుండి వెళ్ళాలని ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్ ను ఆదేశించారు. డ్రైవర్ల యొక్క హాజరు, వేయింగ్ బ్రిడ్జ్ పనితీరును పరిశీలించి, ఏ రోజు కా రోజు చెత్త నిల్వ లేకుండా కాపులుప్పాడ డంపింగు యార్డు కు తరలించాలని ఆదేశించారు. క్లాప్ వాహనాలు విధులు పూర్తైన వెంటనే వాటిని శుభ్రం చేయు బాధ్యత డ్రైవర్లదేనని తెలిపారు. మరమ్మత్తులైన వాహనాలు ఎన్ని వున్నాయి, అవి ఎక్కడ మరమ్మత్తులు చేపడుతున్నారు అని ఆరా తీశారు. కాపులుప్పాడ డంపింగు యార్డుకు తరలించే చెత్త వాహనంపై నెట్ అమర్చాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, సహాయక ఇంజినీరు శ్రీనివాస్, జాన్సన్, శానిటరి సూపర్వైజర్, శానిటరి ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.


మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు, (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.